# ప్రజాదర్బార్ ద్వార ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించి మంత్రి శ్రీధర్‌బాబు





9లో...


కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 12 డిసెంబర్ 2023 | 16 పేజీలు




# ఆశలన్నీ శ్రీధర్‌బాబుపైనే

## రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుపైన కోటి ఆశలు పెట్టుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితులు

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకుంటామని హామి ఇచ్చి శ్రీదర్‌బాబు
- తమకు మంచిరోజులు వస్తాయనే నమ్మకంతో నిర్వాసిత రైతులు

మంథని - ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా మంథని నియోజకవర్గంలోని ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేకపోవటంతో పాటు ఈ ప్రాంత రైతాంగానికి సంబంధించిన వేలాది ఎకరాల భూములు ప్రాజెక్టు కింద పోవటమే కాకుండా ఉన్న పోలాలు ముంపుకు గురవుతూ రైతులు అనేకవిధాలుగా నష్టపోతున్నారు. ఈ తరుణంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను ముంపు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చిన శ్రీధర్‌బాబు నేడు రాష్ట్ర మంత్రి కావటంతో కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులు మంత్రి శ్రీధర్‌బాబుపైన కోటి ఆశలు పెట్టుకున్నారు.

2లో..



# రెవెన్యూ అధికారుల ఎదుట దళిత రైతు ఆత్మహత్యయత్నం

- భూమిని స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్
- వారి ఎదుటే పురుగు మందు తాగిన వైనం
- భూ సర్వేయర్ రూ.50 వేలు డిమాండ్ చేశాడన్న బాధిత రైతు భార్య
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు
- కొండాపూర్‌లో ఘటన



కోనరావుపేట,ప్రభాతవార్త : పదేళ్లుగా భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతు భూమిని స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నం చేయడంతో పురుగు మందు తాగి ఆత్మహత్యయత్న చేసుకనన ఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్యాల నందం అనే దళిత రైతు పంట చేనులో పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోవడంతో, వెంటనే పోలీసులు, స్థానికులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, మెరుగైనా వైద్యం అందిస్తున్నారు.

2వ పేజీలో...

ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బంధీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు దృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్నిజిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు.

2లో...

# ఆశలన్నీ శ్రీధర్‌బాబుపైనే



### మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపుహౌజ్‌ల నిర్మాణాలతో వేలాది ఎకరాల పంటపోలాలు ప్రాజెక్టులో కలిసిపోయాయి. అదేవిదంగా ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు ఏడాది పొడవునా నీటమునిగి పోయి ఉండటంతో రైతులు తమ భూముల్లో సాగుచేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఒక పక్క కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు తీవ్రంగా నష్టపోగా మరోపక్క ఇసుక క్వారీల మూలంగా నియోజకవర్గంలోని రహదారులు పూర్తిగా విధ్వంసమైపోయాయి. ఆయా గ్రామపంచాయతీలకు, మండలాలకు సెస్ రూపంలో రావల్సిన డబ్బులు రాకపోవటంతో అభివృద్ధి జరుగకపోవటంతో పాటు ఉన్న అభివృద్ధి పనులు పాడైపోయే పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటిపైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమీక్షించి అందరికి న్యాయం జరినే విధంగా చూస్తామని శ్రీధర్‌బాబు ఎన్నికల సమయంలో చెప్పటంతో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తో పాటు శ్రీధర్‌బాబుకు అత్యంత కీలకశాఖలను కేటాయించటంతో ఇక తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులు భావిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులను అసలు పట్టించుకోలేదని రైతు పలు సార్లు రోడెక్కి నిరసనలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సుందిళ్ల బాయరేజీతో మంథని మండలం సిరిపురం, గుంజపడుగు, ఉప్పట్ల, పోతారం, మంథని, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట, ఆరెంద, వెంకటాపూర్, మల్లారం అదేవిధంగా అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మూలంగా ఆయా మండలాలకు చెందిన రైతుల వేలాది ఎకరాలు ముంపుకు గురవుతున్నాయి తమకు పంటనష్టపరిహారం చెల్లించాలని రైతులు ఎన్నిసార్లు ఆందోళనలు చేససినా వారికి పూర్తిస్థాయిలో పరిహారం రాక అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావటంతో అదేవిధంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్రంలో కీలక మంత్రిశాఖలు చేపట్టడంతో ఇక మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని రైతులు ఆశాభావంలో ఉన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార నష్టపోయిన వారందరికి న్యాయం చేస్తాం

**– రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



మంథని నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ఏలాంటి ఉపయోగం లేకున్నా అనేక విధాలుగా ఈ ప్రాంత ప్రజలు, రైతులు నష్టపోతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత వ్వంలో పూర్తి స్థాయిలో న్యాయం చేసేవిధంగా తమ కార్యచరణ ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీదర్‌బాబు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార మంథని నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించే విధంగా అవసరమైన చోట్లలో లిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార నష్టపోయినవారికి మేలుచేసే కార్యక్రమం చేస్తామన్నారు. అదేవిధంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను కూడ ప్రారంభించుకుని పూర్తిచేస్తామని తెలిపారు.

### మంత్రి శ్రీధర్‌బాబు ద్వార రైతులకు న్యాయం జరుగుతుంది

**– మంథని సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్**



కాళేశ వ్వరం ప్రాజెక్టు నిర్మించిన నాటినుండి మంథని మండలం ఆరెంద, వెంకటాపూర్ ,మల్లారం తదితర గ్రామాలకు చెందిన వందల ఎకరాలు ముంపుకు గురవుతున్నాయని తమకు న్యాయం చేయాలని అనేకసార్లు గత ప్రభుత్వానికి విన్నవించుకున్నా పట్టించుకోలేదని రోడ్డెక్కి ఆందోళనలు చేస్తే పోలీసు కేసులు పెట్టించారని మంథని సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ముంపు గ్రామాల రైతులకు శ్రీధర్‌బాబు హామి ఇచ్చారని ప్రసుత్తం రాష్ట్రమంత్రిగా ఉన్న తమ నాయకుడు శ్రీధర్‌బాబు ద్వార నిర్వాసిత రైతాంగానికి న్యాయం జరుగుతుందని రైతుల్లో

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పించాలి




వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1,2024 ప్రామాణికంగా తీసుకొని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని,ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ,ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు,ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు,డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా,అడ్రస్‌ను,పోలింగ్ కేంద్రాల జిఐఎస్ ద్వారా క్యాప్చరింగ్,ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.జనవరి 6, 2024న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి,జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి,ఫిబ్రవరీ 2,2024 లోగా అభ్యంతరాలను,ఓటర్ క్లెయిమ్స్‌ను పూర్తి స్థాయిలో పరిష్కరించి,ఫిబ్రవరీ 8,2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు.18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని,అదే సమయంలో వివిధ వయస్సులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులను సూచించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ జనవరి 1, ఏప్రిల్ 1,జూలై 1,అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును ఓటరుగా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.అందుకు ఫారం 6 ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్,తహశీల్దార్లు కృష్ణ చైతన్య,వరందన్,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల ఎదుట దళిత రైతు ఆత్మహత్యయత్నం



### మొదటి పేజీ తరువాయి

నందం 15 ఏళ్లు జనశక్తి సీపీఐ (ఎంఎల్) పార్టీలో పని చేసి,ప్రభుత్వానికి లొంగిపోయాడు. అప్పటి ప్రభుత్వం నందంకు బతుకు దెరువు కోసం ఎకరం 20 గుంటల భూమిని కొండాపురం శివారులోని సర్వేనెంబర్ 116ఎలో 2013లో కేటాయించింది. తాను అప్పటి నుంచి భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొద్ది రోజుల క్రితం సర్వేయర్ కుమార్ వచ్చి, ఈ భూమిని ఫారెస్ట్‌కు ఇవ్వడం జరిగిందనీ, వెంటనే మీరు కబ్జా నుంచి వెళ్లాలనీ, లేదంటే రూ.50 వేలు రికార్డు చేస్తానని, లేదంటే రికార్డు తారుమారు చేస్తామన్నారని బాధితుని భార్య పద్మ ఆరోపించింది. సోమవారం ఉదయం తాము సాగు చేసుకున్న భూమిలోకి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,పోలీసులు వచ్చి, కంచె పెట్టె ప్రయత్నం చేసినప్పటికి, అధికారులు కనికరించకపోవడంతో గత్యంతరం లేక వెంట తెచ్చుకున్న పురుగు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడనీ బాధిత భార్య పద్మ తెలిపింది.అక్కడే ఉన్న పోలీసులు నందంను అంబులెన్స్‌లో సిరిసిల్ల ఏరియాకు తరలించి, చికిత్స అందిస్తున్నారు. కాగా దళిత రైతు రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన సంచలనం రేపింది.



### కబ్జా చేసుకున్న భూమే స్వాధీనంకు వెళ్లాం

**-విజయప్రకాష్‌రావు, తహసీల్దార్ కోనరావుపేట**

కొండాపూర్ గ్రామానికి చెందిన నందం భూమిని స్వాధీనం చేసుకునేందుకు వెళ్లలేదు.తన పక్క ఉన్న ఫారెస్ట్ భూమి 30 గుంటలను కబ్బా చేసుకున్నాడనీ, దానిని స్వాధీనం చేసుకునేందుకు పోలీస్‌ల సహాయం వెళ్లాం. గతంలోనే నందంకు చెప్పామని, ధరణిలో పేరు లేదనీ, సరైనా పత్రాలు కూడా లేవు. కాగా నందం తనకు కొద్ది రోజులు సయమం ఇస్తే, జిల్లా కలెక్టర్‌కు తన భాధ చెప్పుకుంటానని కోరాడనీ అన్నారు. సమయం ఇచ్చినప్పటికి, తాను జిల్లా కలెక్టర్ వరకు సమస్యను తీసుకవెళ్లలేదన్నారు.దీంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగా, నందం పురుగుమందు తాగడం జరిగిందన్నారు. ఇందులో



నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లుతున్నామని, ఎవరిని ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేయలేదు.

### ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా 123 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 123 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలను గురించి తెలుసుకుంటు సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ కార్యాలయానికి 22, పోలీస్ కమీషనర్ కార్యాలయానికి 6, డిపిఓ 3, కరీంనగర్ రూరల్ తహసిల్దార్, కార్యాలయానికి 11, వారధిఇ సొసైటీకి 4, ఆర్డీఓ హుజరాబాద్‌కు 4 ఫిర్యాదులు రాగా, మిగిలిన శాఖలన్నింటికి కలిపి 73 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'మహాలక్ష్మి పథకం'తో ఉపాధి కొల్పోతున్నాం..

**-కోనరావుపేటలో ఆటో కార్మికుల ధర్నా**
**-తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

కోనరావుపేట,ప్రభాతవార్త

మహాలక్ష్మి పథకంలో ఆటో కార్మికులందరం ఉపాధిని కొల్పొతు న్నామని ఆవేధన వ్యక్తం చేశారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో మండల ఆటో కార్మికులు బస్టాండ్ ప్రాంతంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో పూర్తిగా ఉపాధిని పోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. మండలంలో 500 వంద కార్మికులం ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పూర్తిగా ఉపాధి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.



తమకు వెంటనే ఉపాధి మార్గాలు చూపాలని, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తమ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి,శ్రీనివాస్, పర్శరాములు,రమేష్, తదతరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ మృతి

**- బండపల్లిలో విషాద ఛాయలు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ విడిసి చైర్మన్ కొండ బాలకృష్ణ గౌడ్ (47) గుండెపోటుతో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. బాలకృష్ణ గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. గుజరాత్ వెళ్లేందుకు పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు ఆదివారం రాత్రి వెళ్లగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన అక్కడి వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని శవానికి సోమవారం పోస్టు మార్టం నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య రేణుక, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. బాలకృష్ణ గతంలో ఆంధ్రప్రభ విలేఖరిగా కూడా పని చేశారు. అందరితో కలుపు మెలుపుగా ఉండే బాలకృష్ణ అకాల మరణం గ్రామస్తులను కలిచివేసింది. బాలకృష్ణ శవయాత్రలో జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ న్యాత విజయ్ జార్జ్, మాజీ జడ్పిటిసి లింగారెడ్డి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఎనగంటి శంకర్, ముస్కు పద్మ, మల్లారెడ్డి, కటుకం మల్లేశం, ఎండి.అజీం, గౌతం రాజు, అబ్బగోని శంకర్ గౌడ్, కొండ లక్ష్మణ్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాసారపు గంగాధర్, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, సీనియర్ పాత్రికేయులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్‌తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంలో రైతు మృతి..

**-మామిడిపల్లిలో విషాదం**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తిపిరెడ్డి లక్ష్మారెడ్డి(52)అనే రైతు డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. బంధువులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మారెడ్డికి గ్రామంలో తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత నెల 30న జ్వరం రావడంతో వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి, డెంగ్యూ జ్వరం వచ్చినట్టు లక్షణాలను గుర్తించారు. ఈ క్రమంలో శనివారం జ్వరం మరింత తీవ్రం కావడంతో మెరుగైనా వైద్యం కోసం అక్కడి నుండి కరీంనగర్‌కు తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్న తరుణంలో గుండెపోటు వచ్చినట్లు వైద్యులు తెలిపారని చెప్పారు. దీంతో అక్కడే లక్ష్మారెడ్డి మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. బాధితునికి భార్య కమల పక్షపాతంతో బాధపడుతుండగా, ఇద్దరు కూతుళ్లు మౌనిక, శిరీషలు ఉన్నారు. దీంతో పెద్ద కూతురు మౌనిక తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన చూసి పలువురు కంట తడి పెట్టుకున్నారు. ఇంటి పెద్ద దిక్కును కొల్పొయిన ఆ కుటుంబం రోధనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్ల ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణసౌకర్యం కల్పించడంపై గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు సోమవారం రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా-రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లాఖాన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవనాధారం గడుపుతున్న కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తంచేశారు. నిద్ర లేచిననుండి మొదలుకుని రాత్రి వరకు ఆటోలు నడిపి తద్వారా వచ్చే కొద్దిపాటు ఆదాయంతో జీవిస్తున్న ఆటో డ్రైవర్ కుటుంబాలు వీధిన పడే అవకాశాలున్నాయని, ప్రభుత్వం ఆటో నడుపుతున్న వారి కుటుంబాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌గౌడ్, మహేష్‌గౌడ్, దేవరాజు, శ్రీకాంత్, ఖలీలులతో పాటు దాదాపు మండలానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధీలో ఎమ్మెల్యే పూజలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్ సోమవారం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఎన్నికలకు ముందు సంజయ్ కుమార్ కట్టిన ముడుపును చెల్లించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ముగిసిన మెగా స్పోర్ట్స్ మీట్ 2కె23...


తిమ్మాపూర్,ప్రభాతవార్త:




మండలంలోని శ్రీ చైతన్య ఇంనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుత్ను మెగా స్పోర్ట్స్ మీట్ 2కె23 సోమవారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి హజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి,శరీరాధారుద్యాన్ని పెంచుతాయని అన్నారు.ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారం రోజులుగా క్రీడా పోటీలు పండుగ వాతావరణం తలపించాయని అన్నారు.అనంతరం క్రీడల్లో విజయం సాదించిన విద్యార్థులకు చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాం నర్సింహమరెడ్డి,పారువెల్ల రామరావు,గొంటి రమేష్,అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యుత్ షాక్‌తో మూడు గేదెల మృతి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని తిమ్మనకుంట కట్టపై మూడు గేదెలు విద్యుత్ షాక్‌కు గురి మృతి చెందాయి. బాధితుడు అరటి కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం బదనపల్లి గ్రామం నుంచి సారంపల్లి తిరుమణికుంట వైపు గేదెలను మేతకు తీసుకువెళ్లగా, విద్యుత్ వైర్లు కిందకు ఉండటాన్ని గమనించక అటుగా గేదెలను తీసుకెళ్లగా విద్యుత్ షాక్‌కు గురై మూడు గేదెలు మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు. గేదెల పాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని, సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని తెలిపాడు. సంబంధిత సెస్ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

రుద్రంగి ప్రభాతవార్త:

మండలంలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో హాజరై తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సెస్ ఏఈ మహేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సెస్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరై తమ విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# లంచం అడిగారని జిల్లా అధికారిపై వినూత్న నిరసన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సొసైటీ ఏర్పాటుకు జిల్లా మత్స్యశాఖ అధికారి డబ్బులు డిమాండ్ చేశారని డబ్బుల దండ అధికారి మెడలో వేసి నిరసన తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి జరుగుతున్న క్రమంలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం బీమారం చెందిన పలువురు మత్స్యకారులు గత కొన్ని నెలల నుండి చెరువుల సొసైటీకి సంబంధించి ఏర్పాటు చేయడానికి జిల్లా మత్స్య శాఖ అధికారి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు ఇవ్వని పక్షంలో సొసైటీ ఏర్పాటు చేయనని మత్స్యకారులకు తెగేసి చెప్పాడు. వీరు లంచం అడుగుతున్నట్లు ఏసిబికి చెప్తామని తెలపడంతో మత్స్యకారులను బెదిరించి మీ అంతు చూస్తానని బెదిరించడంతో వారు ఎసిబికి పట్టించలేదు. దీంతో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నడుస్తున్న సందర్భంగా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న మత్స్యకారులు డబ్బుల దండాను జిల్లా మత్స్య శాఖ అధికారి దామోదర్ మెడలో వేసి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు మత్స్యకారులు దామోదర్ పెట్టిన ఇబ్బంది గురించి కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఐఎన్‌టియుసి సింగరేణి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా వారి నివాసంలో సింగరేణి ఐఎన్‌టియుసి ఎన్నికల మేనిఫెస్టో, ఐఎన్‌టియుసి ఆరు గ్యారెంటీ కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో ఉందని, కార్మికుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం కావాలన్న, పెర్క్స్ మీద ఇన్ కంట్యాక్స్ రద్దు కావాలన్న, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్న ఐఎన్‌టియుసికి గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. అంతేగాకుండా అసెంబ్లీ సమావేశాలు ముగిశాక ఆర్జీ 1లోని ప్రతి గని తిరిగి ఐఎన్‌టియుసి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, ధర్మపురి, మహాంకాళి స్వామి, ముస్తాఫా, వడ్డెపల్లి దాస్, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, రాజేందర్, ఎట్టం



క్రిష్ణ, పోచయ్య, గుందేతి శ్రీనివాస్, లగిశెట్టి ఆంజనేయులు, సురేష్ తదితరులున్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సిహెచ్.మోహన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను, అధ్యాపకుల టీచింగ్ డైరీలను తనిఖీ చేశారు. అలాగే సబ్జెక్ట్‌ల వారీగా జరిగిన సెలబస్‌ను అధ్యాపకులు, విద్యార్థుల ద్వారా తెలుసుకొని, రాబోయే ప్రాక్టికల్స్. వార్షిక పరీక్షలు, ఎంసెట్ మొదలైన వాటిలో విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈవి ప్రమోద్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం భక్త జన సంద్రం

### - కార్తీక మాసం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అర్జిత సేవలైన స్వామివరి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. ఆలయం ముందు రావిచెట్టు వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించారు. సాయంత్రం ఆలయంలో వైభవంగా మహాలింగార్చన గావించారు. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## దుబాయ్‌లో గుండెపోటుతో యువకుడి మృతి

### -స్వగ్రామం చేరిన మృతదేహం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన బండి శేఖర్(29) అనే యువకుడు ఈనెల 5న గుండెపోటుతో అబుదాబిలో మృతి చెందగా...సోమవారం శేఖర్ మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. వివరాళ్లోకి వెళితే శేఖర్ అబుదాబిలో కార్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 5న విధులు ముగించుకుని తన రూమ్‌కు చేరుకున్నాక...మృతునికి ఇంకా వివాహం జరగకపోగా...చేతికందిన కుమారుడు మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## టిబిజికెఎస్‌ను మూడవసారి గుర్తింపు సంఘంగా గెలిపించండి

### - యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కోల్ ఇండియాలో సైతం లేనటువంటి హక్కులను సింగరేణిలో అమలు చేయించిన టిబిజికెఎస్‌ను మూడవసారి గుర్తింపు సంఘంగా గెలిపించాలని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 పరిధి వకీలుపల్లి గనిని ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాలు కాలరాసిన వారసత్వ ఉద్యోగాల హక్కును తిరిగి తీసుకు వచ్చి, 12వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. 3400 పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలు డిపెండెంట్‌లకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ల ద్వారా 3800కు పైగా నూతన ఉద్యోగాలు కల్పించామని, 600 మంది డిస్మిస్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని, వికలాంగులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని, లాభాల వాటా 16 నుంచి 32శాతానికి పెచామని, సకల జనుల సమ్మె కాలపు వేతనం, తెలంగాణ ఇంక్రిమెంట ఇలా అనేక సాధించామని అన్నారు. ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో టిబిజికెఎస్‌కు ఓటు వేసి గెలిపిస్తే, మరిన్ని హక్కుల సాధిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లికార్జున్, సంపత్ రెడ్డి, రాజమౌళి తదితరులున్నారు.

## బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నికల ప్రచారం సమయంలో మా ఊరుకు బస్సు రావడం లేదని జగిత్యాల నియోజకవర్గంలోని గుట్రాజ్‌పల్లి, ధర్మపురి నియోజకవర్గంలోని గంగాపూర్ గ్రామాల్లో బస్సు సౌకర్యాన్ని పునప్రారంభించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.

## కగాడా గుర్తుపై ఓటేసి బిఎంఎస్‌ను గుర్తింపు సంఘంగా గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, అమూల్యమైన ఓటును కగాడా గుర్తుపై వేసి గుర్తింపు సంఘంగా బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధి జిడికె 2వ గనిపై సోమవారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. కార్మికులకు ఆదాయ పన్ను రియంబర్స్‌మెంట్ కోసం కృషి చేస్తామని, కార్మికుల సొంతింటి కల రెండు గుంటల భూమి, 50లక్షల వడ్డీ లేని రుణంతో సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన బొగ్గు, విద్యుత్ బకాయిలు 26వేల కోట్లను సింగరేణి పరిశ్రమలకు చెందే విధంగా కృషి చేస్తామని, నూతన బొగ్గు బ్లాక్‌ల కోసం టెండర్లలో పాల్గొని సింగరేణిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు అమలుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల మారు పేర్ల మార్పిడి విధానం అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరిణ్, సాయివేణి సతీష్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, బోడకుంట రాజేశం, పోతరబోయిన విజయ్ కుమార్, పింగలి అజయ్ కుమార్, సంగాని సాంబయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

## రాజన్న ఆలయ వసతి గదుల ధరలను తగ్గించాలని బిజెపి నిరసన

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వసతి గద్దుల అద్దెను పెంచి, అద్దెపై అదనంగా జిఎస్‌టి విధించడాన్ని నిరసిస్తూ రాజన్న ఆలయ వసతి గదుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్‌బాబు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆలయ ఈవోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్ద పుణ్యక్షేత్రం అయిన వేములవాడలో దేవాలయ అధికారులు పూర్తిగా భక్తుల పట్ల, భక్తుల సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎలాంటి మెరుగైన వసతులు కల్పించకుండా దేవాలయ అద్దె గదులు నిర్వహణ సక్రమంగా జరపకుండా అద్దె గదులపై ధరలను పెంచడం, పెంచిన ధరలపై అదనంగా జిఎస్‌టి వసూలు చేయడం కేవలం దేవాలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చి భక్తులను నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించి, జిఎస్‌టి రద్దు చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అన్నారం శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, ఎర్రం మధు, పిన్నింటి హనుమండ్లు, చిలువేరి పర్శ రామ్, మైలారం శ్రీనివాస్, గుడిసె మనోజ్, రేగుల రాజ్‌కుమార్, ఈర్ల బాలరాజ్, నామాల శేఖర్, నాగరాజు గౌడ్, సగ్గు రాహుల్, వానిక సంపత్, కోల మారుతి, తేజ గౌడ్, రేగుల రేణుక, జవ్వాజి రాజశేఖర్, బిళ్ల కృష్ణ, అన్నం నర్సయ్య, అప్పవారి, హరికృష్ణ, బిజెపి కార్యకర్తలు, నాయకులున్నారు.

# ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రోగులు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని (మాతాశిశు) పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం 500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఆసుపత్రిలో రోగులతో,బాలింతలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అడగగానే మెడికల్ కాలేజిని మంజూరు చేశారు.500 కోట్లతో మెడికల్ కాలేజి నిర్మించుకున్నామని అన్నారు.మెడికల్ కాలేజి వల్ల పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయి.ఒకప్పుడు ఎక్స్‌రే కూడా సరిగా ఉండకపోతుండే కానీ ఇప్పుడు రెండు కోట్లతో సిటిస్కాన్ ఏర్పాటు చేసుకున్నాం పేదలకు అందుబాటులో వైద్యం,ప్రభుత్వ ఆసుపత్రిలో నరాల వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఒకప్పుడు 15 మంది వైద్యులు ఉంటే నేడు 150 మంది వైద్యులతో పేదలకు వైద్యం చేస్తున్నారు. కిడ్నీ బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాసిస్‌ని ఏర్పాటు చేశామని అన్నారు.వెంట వైద్య సిబ్బంది,బిఆర్ఎస్ నాయకులు ప్రణయ్,గిరి,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన సందర్భంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్న భారత్ సురక్ష సమితి నాయకులు.ఈ సందర్భంగా తహశీల్ చౌరస్తా వద్ద సుప్రీంకోర్టు తీర్పుపై టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించిందని,దీనిని చారిత్రక నిర్ణయంగా అభివర్ణించారు.ఇది జమ్మూ కాశ్మీర్‌లోని ప్రజలను దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలతో సమానంగా చేసింది.ఆర్టికల్ 370 రద్దు జమ్మూ కాశ్మీర్,లడఖ్‌లోని ప్రజల సమస్యలను పరిష్కరించిందని,సుప్రీంకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకించే వారు జమ్మూ కాశ్మీర్‌లో శాంతి,స్థిరత్వాన్ని కోరుకోరని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు తీర్పు నిర్ణయం కాశ్మీర్‌లోని ప్రజలకు సంతోషాన్ని తెచ్చింది. ఇంతకుముందు రాజకీయాలు, విద్వేషాలకు ఆయుధాలుగా ఉపయోగించిన రాళ్ళ,ఇప్పుడు భారతదేశ ప్రయాణంలో యువతతో సహా పౌరులకు ఉజ్వల భవిష్యత్తుకు బిల్డింగ్ బ్లాక్‌లుగా ఉపయోగించబడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,అక్కినపెల్లి రవీంధర్, గంద్ర ప్రవీణ్‌రావు,నరెందుల శ్రీనివాస్,మారిశెట్టి సూర్యప్రకాష్,బడే శంకర్,లింగాల శ్రీకాంత్‌రావు, మదిశెట్టి మల్లేశం,లక్ష్మరెడ్డి,బశెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న,బషేటి దుబ్బరాజం,వేముల దేవరాజం,ఎడమల వెంకన్న,గదసు భూమయ్య, కొండలరావు,మహేష్ సంపత్‌రావు,సిరిపురం గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన జిల్లా డీజిల్ ఆటో సంక్షేమ సంఘం సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి ఆటో కార్మికులను ఆదుకోవాలని,వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వినతిపత్రం అందజేసిన జగిత్యాల జిల్లా డీజిల్ ఆటో సంక్షేమ సంఘం సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 35 వేల మంది ఆటో కార్మికులు ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించడం వల్ల ఆటో కార్మికులు జీవన ఉపాది కోల్పోతున్నారని,ఈ సందర్భంగా ఆటో కార్మికులకు ప్రభుత్వం ద్వారా 15 వేల వరకు జీవన బృతి కల్పించాలని తమను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేసిన డిజిల్ ఆటో సంక్షేమ సంఘం సభ్యులు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,పరిష్కారానికి కృషి చేస్తానని,ఆటో కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల,రాయికల్ అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్,ప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ల శ్రీనివాస్,ఆటో యూనియన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో ప్రవీణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన ఉదయం 10.30కు సమావేశం ప్రారంభమవుతుందని,ఇట్టి సమావేశానికి సంబంధిత అధికారులు,సభ్యులు హాజరుకావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన అయిల్నేని ఆనందరావు (మండల పార్టీ ప్రదాన కార్యదర్శి) అన్న సత్యనారాయణరావు గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు తల్లి రాధమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన బాలాజీ ఆటో స్టోర్ యజమానీ చీటీ పృథ్వీధర్‌రావు,చీటీ పురుషోత్తం రావు తల్లిలక్ష్మీబాయి,అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.వెంట నాయకులు,తదితరులు పాల్గొన్నారు.పట్టణంలో పరామర్శ....జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు జాకీర్ (చికెన్‌సెంటర్) కొడుకు యాసిర్,బిఆర్ఎస్ నాయకులు కలీంభాయ్ కొడుకు ప్రమాదవశాత్తు గాయపడగా వారిని జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.

# నేడు చందుర్తిలో అయ్యప్ప మహా పడి పూజ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప గురు స్వామి డిష్ రాజు తెలిపారు. ఈ అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తం చారి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పడి పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు స్వామి తెలిపారు.

# జగిత్యాల వార్త



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల నల్లగొండ గ్రామానికి చెందిన చిన్నవేణి నరసయ్య మరణించడంతో అట్టి కుటుంబానికి ముదిరాజ్ ఆదర్శ యూత్ సభ్యులు 50 కిలోల రైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది.అందజేసిన వారిలో వార్డు సభ్యులు కడకుంట్ల శోభన్ ముదిరాజ్,ఆదర్శ యూత్ సభ్యులు సతీష్, స్వామి రాజు,మధు,రమేష్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని సోమవారం టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులను సంబంధించిన సిపిఎస్ రద్దుచేసి పాత ఫించన్ విధానం అమలుపరచుట,పెండింగ్ డిఎలు మంజూరు,పిఆర్సీ అమలువంటి అంశాలపై ఉద్యోగుల తరపున ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు షాహిద్‌బాబా,రవీంధర్,రాజేశం,మధుకర్ పాల్గొన్నారు.


# శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ టవర్ దగ్గర మార్కెట్‌లోని శ్రీశ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,ఆలయ ధర్మకర్తలు, ఈవో,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగితే గాని పట్టించుకోరా...!



**-రోడ్డు పక్కనే**
**గుంత.. పొంచి ఉన్న ప్రమాదం**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
ప్రమాదాలు జరుగుతే గాని పట్టించుకోరా అంటే అవునన్నట్లుగానే ఉంది అధికారుల తీరు. నిత్యం ప్రమాద భరితంగా ఉన్న రోడ్డుపై వందల వాహనాలు వెళ్తూ వస్తూ ఉంటాయి. ఆ రోడ్డుపై ఎవరైనా అనుకోకుండా వెళ్తు న్న క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం పుష్కలంగా ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామం నుండి డబ్బా గ్రామం వెళ్ళే దారిలో రోడ్డు పక్కనే ప్రమాద భరితంగా గుంత ఏర్పడింది. కొని ్న రోజులుగా ఆ గుంత అలాగే ఉన్నా కూడా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే కేబుల కోసం గుంతలు తీశారు. మళ్ళీ పూడ్చారు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రమాద భరితంగా గుంత ఏర్పడింది. కొన్ని రోజులుగా ఆ గుంత అలాగే ఉన్న ఎవరూ పట్టించు కోకపోవడంతో ప్రమాదం జరుగుతేనే స్పందిస్తారా అనే సందిగ్ధం ప్రజల్లో నెలకొంది. అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే ఆ గుంతను పూడ్చివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుంత అలాగే ఉంటే ఎప్పుడో ఒకప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

## నూతన ఎంపిడిఒకు లయన్స్‌క్లబ్ సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ నూతన ఎంపిడిఒగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశ్రీనివాస్‌ను లయన్స్‌క్లబ్ సభ్యులు సోమవారం మర్యాపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలియజేసి శాలవుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా సుహాసినిని నియమించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర విభాగానికి నూతన అధ్యక్షుని నియమాకంలో స్వర్గీయ నందమూరి తారకరామరావు కుమరుడైన స్వర్గీయ నందమూరి హరికృష్ణ కుమార్తైన నందమూరి సుహాసినిని నియమించాలని టిడిపి కోరుట్ల నియోజకవర్గం సభ్యులు సోమవారం ఒక సమావేశంలో వెల్లడించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ టిడిపి పార్టీని తెలంగాణాలో బలోపేతం చేసే దిశగా సుహాసినిని నియమించి తెలంగాణాలో పర్యటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకరవ్గ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్‌బాబు, పోతని సత్యం, ఎండి సాదుల్లా, మాదవరెడ్డి, చందు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యాపారి మృతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
పట్టణానికి చెందిన కాశీబాగ్ హనుమాన్ ఆలయం మాజీ చైర్మెన్, క్లాత్ స్టోర్ వ్యాపారి బాస నాగధర్ సోమవారం వేకువ జామున గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆయన ప్రస్తుతం ఆలయ గురుస్వామిగా కొనసాగుతున్నారు. ఇటీవల వయసుతో సంబంధం లేకుండా పలువురు గుండెపోటుతో మృతి చెందుతుండడం చూసి ప్రజలు, యువత భయందోళనకు గురవు తున్నారు. జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, ఒత్తిడి కారణంగానే పలువురు గుండెపోటు బారిన పడుతున్నారాని పలువురు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా బాస నాగధర్ మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ప్రభుత్వంపై వస్తున్న అసత్యప్రచారాలను నమ్మవద్దు

మల్లాపూర్ - ప్రభాతవార్త :
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను వ్యాపింపజేస్తున్నారాని అట్టి అసత్య ప్రచారాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని మల్లాపూర్ మండల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో వ్యాపింపజేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలను తెలివితో తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చి ఇంకా వారం రోజులు కాలేదని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుందని ఎవరూ అపోహాలను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.ఇప్పటి నుండే మీ గ్రామాలలోని ప్రజలలో మమేకమై ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

## విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేసిన పారిశుద్ధ్య కార్మికుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెట్‌పల్లి మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడు భూరం మహేంధర్ సోమవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పట్టణంలోని చావిడి వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన మహేంధర్ అదే పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేశారు. తన తల్లి ఆశయం మేరకు తాను పై చదువులు చదవలేకపోయానని...అప్పటి నుండి తాను 15సం.ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా పాఠశాలలో విద్యనాభ్యసించిన పూర్వ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును పరామర్శించిన జిల్లా జడ్పిచైర్‌పర్సన్



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చేరగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి గుండెకు స్టంట్ వేశారు. కాగా సోమవారం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందిన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును జిల్లా జడ్పిచైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

## గిరిధావర్ సమక్షంలో ఇసుక డంప్ వేలం పాట

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మల్లాపూర్ మండల కేంద్రంలో మండల గిరిధావర్ సమక్షలో అక్రమంగా నిల్వ ఉంచిన 13 ట్రాక్టర్ టిప్పుల ఇసుక డంప్‌ను సోమవారం వేలం పాట నిర్వహించారు. ఇట్టి వేలం పాటలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యధికంగా రూ.20,400లకు వేలం పాట పాడి షేక్ ఖాసీం దక్కించుకున్నాడు.

# మెట్‌పల్లి వార్త

## లయన్స్‌క్లబ్ ఉచిత నేత్ర వైద్యశిబిరంకు విశేష స్పందన

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో నిజామాబాద్ పట్టణానికి చెందిన లయన్స్‌క్లబ్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత నే త్ర వైద్య శిబిరంకు విశేష స్పందన వచ్చింది. ఇట్టి శిబిరంలో గ్రామస్థులకు వైద ్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు అప్తలాజిస్ట్ ప్రతాప్, గ్రామ సర్పంచ్ సాయికుమార్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్, రాజ్, బోడ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్సవాలకు వెంకట్ ఎంపిక

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు, ప్రముఖ పద్యకవి బి.వెంకట్ ప్రపంచ తెలుగు సాహిత్య కళోత్స వాలకు ఎంపికైనట్లు సోమవారం కవి వెంకట్‌కు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ(ఐఎస్ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి నిర్వహణలో ఈనెల 16,17తేదిలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజుల్లో 30గంటల పాటు నిరంతరాయంగా జరిగే ప్రపంచ సాహిత్య కళా ఉత్స వాల కార్యక్రామల్లో ప్రముఖ కవి వెంకట్ పాల్గొననున్నారు. పత్ర సమర్పణ, అంతర్జాతీయ కవి సమ్మేళనంలో మధుర కవితాగానం చేయనున్నారు.కాగా గతంలో వెంకట్ 701 అవార్డులను వివిధ సాహిత్య సంస్థలచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందుకున్నారు. 5వేలకు పైగా పలు సాహిత్య, అధ్యాత్మిక సాంస్కృతిక సామాజిక, సబా సేవ కార్యక్రమాలను నిర్వహించారు. 18లక్షలకు పైగా యువతకు సంస్కృత భారతీ, శ్రీమద్భగవద్గీత పరీక్షలపై ఉచిత శిక్షణ ఇచ్చారు.

## ఆటో, టాటా డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వేల్ఫేర్ అసోసియేషన్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ప్రవేశపెట్టిన తరుణంలో ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారాని కుటుంబాలు వీధిన పడుతాయని కుటుంబ పోషణ భారం అవుతుందని ప్రభుత్వం పునరాలోచించి ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి తమ గోడును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్షుడు గుగ్లావత్ శివలాల్, జిల్లా జనరల్ సెక్రటరి రంగు సంపత్‌గౌడ్, యమ గణేష్, వెంకటరమణ, శంకర్, మల్లేష్, గట్టయ్య, చల్మయ్య, నవాబ్, గంగాధర్, కుడుముల లక్ష్మణ్, గంగాధర్, నర్స య్య, మామిడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త :



ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా పెద్దపల్లి అసెంబ్లీ సభ్యులైన చింతకుంట విజయరమణారావును కలిసి ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి,అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరగాని సాయిగౌడ్,కుషి మహేష్,బెజ్జంకి రవి,మహేందర్,డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన తండా వాసులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని లంబాడి తండా గ్రామస్థులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను గ్రామ ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ కుటుంబ సభ్యులతో పాటు తండా వాసులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లండాడి తండా ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ, గుగులోతు లింగేష్, సీతారాం, మంజ్య వెంకటేష్, మహిళలు, తదితర కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ - ప్రబాతవార్త



జాతీయస్థాయి కరాటేపోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభన కభర్చి బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈనెల 9న కొమురంభీం జిల్లా సిర్పూర్, కాగజ్‌నగర్‌లోని ఫాతిమా కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు కుమితి విభాగంలో బండారి మణికంఠ,అట్టెం రాఘవ, అట్టెం లక్షిత్, రానా ఉన్నారు. అదేవిధంగా వెండి పతకం సాధించిన వారిలో బూరుగు అనీష్, మాచమల్ల రుషికీర్తన, తాటి క్రిష్ ఉన్నారు. విజేతలకు శిక్షకులు కావేటి సమ్మయ్య, రెఫ్రి కమీషన్ చైర్మన్ పాలకుర్తి పాపాయ్య,ఆర్గనైజర్లు మాడ సంపత్, ఇజ్జగిరి రవి, మదునయ్య, దేవయ్యలు అభినందించారు.

## ప్రభుత్వ గ్యారంటీలు అమలు చేస్తున్నందుకు పరిశ్రమ కూలీలకు అన్నదానం

### -అన్నదానం చేసిన కాంగ్రెస్‌నేత ఏనుగుల రాజన్న

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినందుకు సంతోషిస్తూ జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏనుగుల రాజన్న సోమవారం అన్నదానం చేశారు.ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లోనే ముఖ్యమంత్రి ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేశారని అందుకు కృతజ్ఞతగా జగిత్యాల పట్టణంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికులకు ఏనుగుల రాజన్న పుట్టినరోజు సందర్భంగా బిర్యానీతో కూడిన అన్నదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా రాజన్నను జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గోళ్ల తిరుపతి,వంగల అమర్,మ్యాన మహేష్,గాదే శంకర్,చల్ల తిరుపతిలు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గంగం గంగారెడ్డి,కల్లెడ తిరుపతి,రాహుల్,ఆకాష్, బన్సీలాల్,బాబు, సురేష్, రతన్‌బాయ్,తదితరులు పాల్గొన్నారు.

## పబ్బ అజయ్ గౌడ్ స్మారకార్థం ఫ్రీ షటిల్ టోర్నమెంట్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పబ్బ అజయ్ గౌడ్ స్మారకార్థం కొమిర, భీమరపల్లి గ్రామాల స్థాయి ఫ్రీ షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా సర్పంచ్ మూల ఉమ మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి హజరై విజేతలకు బహుమతులు అందజేశారు. డబుల్ స్లో మొదటి బహుమతి సతీష్, సుబ్బు, ద్వితీయ బహుమతి విజయ్, సాయి, సింగిల్స్ లో మొదటి బహుమతి సతీష్, ద్వితీయ బహుమతి సురేష్ రెడ్డి లు గెలుపొందగా వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... యువత చెడు మార్గంలో పోకుండా క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, గెలుపు ఓటములు సహజమని, యువతకు క్రీడల్లో ఎలాంటి సహాయం కావాలన్నా మేమున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల వెంకటస్వామి, హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడిని ఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, నేతలు..

వీణవంక, ప్రభాత వార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం వీణవంక మండల కేంద్రంలోని స్వగృహానికి చేరుకున్న సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి, విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హజరై శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనారోగ్యంతో మృతి

### - నివాళులర్పించిన ప్రముఖులు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త ః



మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనుకయ్య అనారోగ్యంతో చనిపోయారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్న కనుకయ్య సోమవారం తెల్లవారు జామున మృత్యువాత పడ్డారు. బివై నగర్‌లోని ఆయన నివాసంలో మృతదేహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. తవుటు కనుకయ్య మృతి పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నర్సయ్య తదితరులు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. బివై నగర్ కార్మిక వాడల్లో పేదలకు పట్టాలు ఇప్పించడంలో కనుకయ్య కీలకపాత్ర పోషించారు. సిపిఐ, తెలుగుదేశం పార్టీల్లో పని చేస్తూ అప్పటి టిఆర్ఎస్‌లో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టారు. మృతదేహన్ని చూడడానికి కార్మిక వాడల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఫిట్స్ వ్యాధి నయం కాదని పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన మారం సదయ్య 35 అనే వ్యక్తి పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు కొన్ని రోజులుగా పిట్స్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. చలికాలం ఎక్కువ ఫిట్స్ వస్తుందని రెండు రోజులుగా దిగులుగా ఉండి సోమవారం ఉదయం గంటలకు కల్లం వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించగా మృతిని భార్య గమనించి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతునికి ఒక కొడుకు ఒక బిడ్డ ఉన్నారు.భార్య మారం సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏ.వెంకటకృష్ణ తెలిపారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ సముద్రాల లక్ష్మన్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సిద్దార్ధ,తిమ్మాపూర్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై కిసాన్ మేళా



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె. శంకర్ గణేషన్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానాన్ని కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా విస్తరింపాలని దీనికి వ్యవసాయ అధికారులు కూడా ముందుకు వచ్చి రైతులకి ఈ విధానం గురించి తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌లు మాట్లాడుతూ ప్రస్తుత పత్తి సాగులో ఎదుర్కొంటున్న సమస్యలు అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగు విధానం యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటతో పాటు పత్తి పంటను కూడా సాగు చేయాలని రైతులు పంట మార్పిడి అధిక సాంద్రత పత్తి సాగు వల్ల లాభాలు వాటి వివరాలు వివరించారు. అనంతరం ఏడిఆర్ డాక్టర్ చేరాలు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులు న్యూమాటిక్ ప్లాంట్ లో పత్తి విత్తనాలను నాటు కోవడంతో పాటు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పత్తి పంటలు అధిక సాంద్రత పద్ధతిలో పాటించవలసిన మెలకువలు, పెరుగుదల నియంత్రణ మందుల పిచికారి ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. కిసాన్ మేళలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన క్షేత్రాలు న్యూమాటిక్ సీడ్ ప్లాంటర్, డ్రోన్ స్ప్రేయర్, రైతు తయారు చేసిన ఫోర్ వీల్ ట్రాక్టర్ వంటి వాటిని రైతులకు ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు విజయ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంతి, ప్రభాకర్, కాటన్ ప్రాజెక్టు స్టాఫ్ పి. రాజేష్, ఆర్ రాజేష్, సిహెచ్ అశోక్, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కమలాపూర్, ప్రభాతవార్త: కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన పిల్లల మురళి (శివ ఆర్ట్) భార్య పిల్లల జ్యోతి అనారోగ్యంతో మృతి చెందింది. కాగా వారి కుటుంబ సభ్యులకు మహా గణపతి పరపతి సంఘం సభ్యులు 13వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబం అయిన మురళి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా తన భార్య జ్యోతికి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి నందు తలలో ఆపరేషన్ చేయించారు. కానీ ఆపరేషన్ అయిన నెల రోజులు కాకముందే తలలో ఇన్ఫెక్షన్ వల్ల మరొక గడ్డ అయింది. అందుకుగాను ఆమెను వరంగల్ లోని ఆసుపత్రి నందు చికిత్స చేస్తుండగా డిసెంబర్ రెండవ తేదిన చికిత్స పొందుతూ జ్యోతి మరణించింది. నిరుపేద కుటుంబం అయిన వారి పిల్లలకి తల్లి లేని లోటు ఏర్పడింది. ఈ విషయం గమనించిన మహాగణపతి పరపతి సంఘం సభ్యులు తమ వంతు సహాయంగా 13వేల రూపాయలను వారి పిల్లలకు అందజేసి మహాగణపతి పరపతి సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అంకతి రాజు, భయగాని రంజిత్, బండి దేవేందర్, పిల్లల వెంకటేశ్వర్లు, చల్లూరి ప్రభాకర్, కొండ వేణు, పిల్లల రాజు, తాళ్ళపల్లి ప్రశాంత్, రంగు రమేష్, కన్నూరి వేణులతో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు ఇంద్రప్రసాద్ సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఆయన నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గాయాత్రి బ్యాంకు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, ప్రభాతవార్త : కరీంనగర్‌లోని ది గాయత్రి బ్యాంకులో ఖాతాదారుడైన గూడె అశోక్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. సోమవారం ది గాయత్రి కోపరేటీవ్ బ్యాంకు నందు ఖాతాదారులకు ప్రమాద ఇన్సూరెన్స్ చేయడంతో మృతుడి అశోక్ భార్య రాధికకు రూ.1లక్ష రూపాయలు మంజూరైన బీమా చెక్కును మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ఖాతాదారుడైన అశోక్ కుటుంబానికి ప్రమాదభీమా ద్వారా లక్ష రూపాయలను అందించి కుటుంబానికి అండగా నిలిచిన ది గాయత్రి కో ఆపరేటీవ్ బ్యాంకు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వి.కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్‌లు విష్ణుప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

జమ్మికుంట రూరల్, ప్రభాతవార్త: జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన నూతికాడి విజయ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గిరవేన రాజయ్య, గిరవేన బిక్షపతి, తాటిగంటి వీరస్వామి, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడిని ఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, నేతలు..

వీణవంక, ప్రభాత వార్త: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం వీణవంక మండల కేంద్రంలోని స్వగృహానికి చేరుకున్న సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి, విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును సన్మానించిన కిసాన్‌సెల్ చైర్మన్



మంథని - ప్రభాతవార్త : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో విజయం సాధించిన విజయరమణారావును సోమవారం జిల్లా కాం గ్రెస్ కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెద్దపల్లిలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రైతుల సమస్యలపైన సానుకూలంగా స్పందిస్తూ వారికి అండగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, ముత్తారం మాజీ ఎంపిపి నాగినేని జగన్‌మోహన్‌రావు, సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

## వెల్గటూర్ ఎంపిపిపై అవిశ్వాసం

వెల్గటూర్, ప్రభాతవార్త :



వెల్గటూర్ ఎంపిపి కూనమల్ల లక్ష్మి-లింగయ్యపై ఎంపిటిసి సభ్యులు అవిశ్వాస తీర్మానం చేశారు. ఈ మేరకు మెజార్టీ సభ్యులు తీర్మానం చేసిన నోటీసులను సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. మండలంలో మొత్తం 15 మంది ఎంపిటిసిలు ఉండగా 10 మంది ఎంపిటిసిలు అవిశ్వాసాన్ని కోరుతూ తీర్మానం లేఖలో సంతకం చేసినట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్... సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని, కార్యాలయంలో సమయపాలన పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ఆర్డీఓ సిహెచ్.మధుసూదన్‌లతో కలిసి ప్రజల ఆర్జీలను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలని, తమ కింది స్థాయి సిబ్బందిని ప్రజావాణికి పంపడం గమనించడం జరిగిందని, ఈ చర్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి శాఖ తమ అంతర్గత సమావేశాలు నిర్వహించుకోవాలని, ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు ప్రభుత్వ సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పని చేసే విధానాన్ని ప్రతి మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో చదివే కొంత మంది విద్యార్థులకు వివరిస్తూ సందర్శన చేయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు జిల్లాలోని విద్యా సంస్థల్లో మధ్యాహ్నం భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రజాదర్బార్ ద్వార ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

### ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించి మంత్రి శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే నాటి ప్రగతిభవన్ నేటి ప్రజాభవన్‌లోకి ప్రభుత్వం ప్రజలకు వెళ్లే అవకాశం కల్పించటంతో పాటు ప్రజాదర్బార్ నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆయన జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. వివిధ శాఖ అదికారుల సమక్షంలో మంత్రి శ్రీధర్‌బాబు నేరుగా ప్రజల వద్దకువెళ్లి వారి సమస్యలను ఓపికతో విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని తమ ప్రభుత్వం ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తుందన్నారు. గతంలో లాగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉండవని కా ంగ్రెస్‌ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను రాష్ట్ర ప్రజలందరు సంతోషంగా ఉంటారని అన్నారు. ఎన్నికల సమయంలో తమ మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాలను వందరోజుల లోపు అమలు చేస్తామని ఇప్పటికే రెండు పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చామన్నారు. ప్రజా రవాణాలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రజా ఆరోగ్యంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షల వరకు పెంపు ఈ రెండింటిని ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖలకు చెందిన ఐఎఎస్ అదికారులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో వచ్చే చల్లని తరంగాల దృష్ట్యా వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శీతాకాలంలో వచ్చే చల్లని ఈదురు గాలులను దృష్టిలో ఉంచుకొని వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శీతాకాలంలో వచ్చే కోల్డ్ వేవ్‌పై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండే పిల్లలకు చల్లని నీరుకు బదులు వేడి నీటిని ఇవ్వాలని, అలాగే బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో లేదో నిర్ధారించుకొని ఒకవేళ లేనట్లయితే వెంటనే పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏఏ వెల్ఫేర్ హాస్టల్‌లో ఇప్పటి వరకు ఎంతమంది పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది, ఇంకా ఎంతమందికి చేయాల్సి ఉందని, అలాగే కిటికీలు సరిగా ఉన్నాయో లేదా, విరిగిపోయి ఉన్నాయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో ఉండే పిల్లల అవసరాలు తెలుసుకునేందుకు వీలుగా అధికారులను కేటాయించాలని, వారు ఒకరోజు రాత్రి పిల్లలతో పాటు హాస్టల్‌లో ఉండి పిల్లలకు కావాల్సిన వసతులు తెలుసుకొని వాటిని కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రతిపిల్లల దగ్గర బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో తెలుసుకునేందుకు వీలుగా ఉదయం 8 గంటల లోపు వెళ్లి చెక్ చేయాలని, అలాగే వారు ఏమి తింటున్నారు, ఆహారం నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వెల్ఫేర్ స్కూల్స్‌లో చదివే పిల్లలు కొందరు మధ్యాహ్నం బయటకు వచ్చేస్తున్నారని, ఎందుకు వస్తున్నారు?, లేదా చదువు సమస్య ఉన్నదా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం ఉదయం మాత్రమే కాకుండా మధ్యాహ్నం కూడా ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మినట్ టు మినట్ తమకు అప్‌డేట్ ఇవ్వాలని, బడ్జెట్‌కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తమను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు ట్రై సైకిళ్లు పంపిణీ

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

పాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్, చేతి కర్రలు, వినికిడి పరికరాలు అందజేశారు. కరీంనగర్‌లోని లయోల మహిళా కళాశాలలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ అనీస్ సిస్టర్ ప్రీతాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంస్థ ద్వారా శిక్షణ పొంది తమ సొంత కాళ్లపై నిలబడిన వ్యక్తులను చూస్తే ఆనందంగా ఉందన్నారు. వారు నెట్ వర్క్‌గా మారి మిగతా వారికి శిక్షణ ఇవ్వడం చూస్తే సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతలను గుర్తు చేస్తుందని చెప్పారు. విభిన్న సామర్థ్యం గల వ్యక్తులకు కోసం పని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. సంస్థ అందజేసే పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబానికి అండగా ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వారికి మీరేమీ తక్కువ కాదని, ఏదైనా సాధించగలరు అనే నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో మీదైనా ముద్ర వేయాలన్నారు. ప్రతిరోజు ఉత్సాహంగా ఉండాలని, సమాజంలో మీదైన ముద్ర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి అధికారి సరస్వతి, లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్, మదర్ అనీస్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ అరుణ, లీగల్ అడ్వైజర్ మల్లేశం, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప, స్రవంతి, మోనికా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

### పాల్గొన్న జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రం నందలి మినీ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, ఐక్యరాజ్య సమితి దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకునేందుకు మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగింది. 1995 దివ్యాంగుల చట్టం ప్రకారం ఏడు రకాల దివ్యాంగులను, 2016 దివ్యాంగుల చట్టం నందు 21 రకాలుగా గుర్తించడం జరిగింది. దివ్యాంగులు సామాజికంగా, శారీరకంగా, కుటుంబ పరంగా ఎలాంటి వివక్షతలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉన్నది. దివ్యాంగులకు చట్టపరంగా ఉన్న అన్ని హక్కులను, అన్ని పథకాలను అందించే దిశ, ప్రభుత్వ ఆదేశానుసారం దివ్యాంగుల కన్వర్జేన్సీ కమిటీని ఏర్పాటు చేసి సంబంధిత శాఖ అధికారులతో దివ్యాంగుల సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దివ్యాంగులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై చర్చించి త్వరితగతిన పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని అన్ని రకాల దివ్యాంగులను ఏకం చేసి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి క్రీడల ద్వారా దివ్యాంగులకు మానసిక ఉల్లాసాన్ని మనోధైర్యాన్ని నింపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు వివిధ భాగాలలో క్రీడలు చెస్, క్యారంబోర్డు, పరుగు పందెం, షాట్ పుట్టు మొదలగు క్రీడలు ఆడిపించి విజేతలకు రేపు జరగబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందని, రేపటి దివ్యాంగుల దినోత్సవంలో కార్యక్రమంలో భాగంగా వికలాంగులు రక్తదాన శిబిరం, హెల్త్ చెకప్ శిబిరం ఆదేవిధంగా మెడల్స్ గెలిచిన వారికి అందించబడనని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్నటువంటి జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్‌ని కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్, డిఎస్‌డిఒ, డిపిఎం, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్స్ కొండయ్య, పాదం తిరుపతి, దివ్యాంగుల సంఘ నాయకులు బండి సత్యనారాయణ, లంక దాసరి శ్రీనివాస్, అజ్గర్ మహమ్మద్‌ఖాన్, అబ్దుల్ అజీజ్, ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్లు వివిధ మండలాల నుంచి విచ్చేసిన దివ్యాంగులు పాల్గొన్నారు.



# మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా

**-హుజురాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తా..**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి**
**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నా అభ్యర్థనను మన్నించి, మీ బిడ్డగా భారీ మెజార్టీతో గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఓటర్‌కు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు హుజురాబాద్ ఎమ్మెల్యేగా చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీ నమ్మకా లను వమ్ముచే యకుండా అందరిని కలుపుకుని పనిచేస్తా.. హుజురాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం జమ్మికుంటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఏ నమ్మకంతోనైతే నన్ను గెలిపించుకున్నారో.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వంలో లేనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అన్న.. అంటే నేనున్న అంటూ.. ప్రతి గడపకు తిరుగుతానని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలేదని నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం, మీరు ఎలా కష్టపడ్డారో.. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల కోసం అందరం కలిసికట్టుగా అలానే కష్టపడి మీ అందరిని గెలిపించుకుంటానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తూచతప్పకుండా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా ఎన్నికల అనంతరం చేపడతానన్న సంక్షేమ కార్యక్రమాలన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు ఇస్తానన్న రైతుబంధుతో పాటు పండిన పంటలకు బోనస్‌ను, అమ్ముకాలు, కొనుగోళ్ల సమయంలో వెంటనే రైతులకు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి తూచ తప్పకుండా ప్రతి హామీని అమలు చేసే దిశగా ముందుకు అడుగులు వేయాలని కౌశిక్‌రెడ్డి సూచించారు. సమావేశానికి ముందు తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మున్సిపాలిటీ పాలకవర్గం పక్షాన పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, పొల్సాని మనోహర్‌రావు, తోట లక్ష్మణ్, అయ్యుబ్, బత్తుల పాండులతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో.. చివరి సోమవారం పోటెత్తిన కార్తికశోభ..

**భక్తిశ్రద్దలతో దీపాదానాలు.. అన్నదానాలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



సృష్టిలో అన్ని మాసాలకెల్ల కార్తికమాసాన్ని వేదాలలో, పురాణాలలో పరమపవిత్ర మాసంగా కొనియాడుతారు. సోమవారం ఈ కార్తిక మాసంలో చివరి రోజు కావడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాల పరిధిలోని గ్రామాలలో ఉదయం నుండి రాత్రి వరకు ఎక్కడ చూసిన శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు నవవిధ అభిషేకాలు చేయడానికి ఆలయాల వద్ద బారులు తీరారు. కార్తిక దామోదరునికి కార్తిక దీపాలు వెలిగించి, మహిళలు, యువతులు, పురుషులు మొక్కులు చెల్లించు కున్నారు జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం, ఆబాది జమ్మికుంటలోని మహాలింగేశ్వర ఆలయం, ఇల్లందకుంటలోని శివాలయం, హుజురాబాద్‌లోని శివాలయం, చెల్పూర్ లోని పురాతన మహాదేవుని ఆలయం (శివాలయం)లో అనేక చోట్ల ఈశ్వరునికి (పరమశివునికి) ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. దేవాలయాల ముందు పెద్ద ఎత్తున కార్తిక దీపాలు వెలిగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులకు కార్తిక దీపదానాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహింపుకున్నారు. జమ్మికుంట విశ్వేశ్వర ఆలయంలో కార్తిక చివరి సోమవారం కావడంతో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అనాథలకు బువ్వదానం.. యాడాది గడిచింది.. దాతలు చేయూతనివ్వండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





సృష్టిలో అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది అంటారు మన పెద్దలు.. అక్షరాల కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి (శివాలయం)లో గత యాడాది కాలంగా ఈ సృష్టిలో నా అనేవారు ఎవ్వరులేని అభాగ్యులు, అనాథలు, వృద్దులు, ఏ దిక్కులేనివారికి ఈ ఆలయంలో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రోజుకు 150-200మంది అనాథలకు అన్నదానం (బువ్వదానం) కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయంగా నేటితో సంవత్సర కాలం పూర్తిచేసిన నిర్వాహకులకు పట్టణంలోని పలు సామాజిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు కరోనా వ్యాధి ప్రబలిన కష్టకాలంలో అన్నపూర్ణ సేవా సమితి నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మరింత మనస్సును గొప్పగా చేసుకుని, జమ్మికుంట పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్, గాంధీచౌక్, అంబేద్కర్‌చౌక్ దేవాలయాల కూడళ్లలో ఏ దిక్కులేకుండా నిత్యం యాచకవృత్తి చేసుకుని జీవించే వారిని గుర్తించి, ప్రతినిత్యం వ్యక్తిగత పరిశుభ్రతతో విశ్వేశ్వర ఆలయంలో మధ్యాహ్నం 12.00గంటల నుండి 2గంటల లోపు వచ్చి నిత్య భోజనం ఆరగించాలని ఆనాడు యాచకులకు సేవాసమితి సూచనలు చేయడంతో యాడాదికాలంగా పట్టణంలోని అన్ని వర్గాల దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తమకు సంతృప్తిగా ఉందని నిర్వాహకులు వెల్లడించారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో చేతిలో చిల్లిగవ్వలేని.. నిల్వ నీడలేని నా అనే ఏ దిక్కులేని అభాగ్యులకు అన్నింటికి మేమున్న మంటూ.. అనాథలకు అన్నదానం, వస్త్రదానం చేస్తూ ఈ పట్టణంలో ఎవరి కడుపులో ఆకలితో మాడకుండా అన్నదానాన్ని కొనసాగిస్తున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులకు సర్వత్ర హర్షధ్వానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అభాగ్యులకు ఈ నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగించేందుకు దాతలు వస్తురూపేన, నగదు రూపేన ముందుకు వచ్చి వారే స్వయంగా వారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలని నిర్వాహకులు వార్షికోత్స వం సందర్భంగా దాతలకు విజ్ఞప్తి చేశారు.

# హుజూరాబాద్ వార్త

## బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి..బడి బయట పిల్లల సర్వే..

**-ఎంఈవో రామ్ కిషన్ రాజు**


కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. విద్యార్థుల సర్వేను 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, బడి బయట పిల్లలు బడిలో ఉండేలా చూడాలని, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మండల ఎంఈవో రామ్ కిషన్ రాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఏ. సుభాష్, పి. శ్రీనివాస్, కె. కరుణలు ఈ సర్వేను ప్రారంభించారు. ఈనెల 11వ తేది నుంచి కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగి పాఠశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా పిల్లలంతా పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపడుతున్నారు. ఆరు నుండి 14 సంవత్సరములు, 15 నుండి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను గుర్తించి వారి వయసుకు తగ్గట్టు తరగతులలో ప్రవేశాలను కల్పించడం జరుగుతుంది. గతంలో 6 నుండి 14 ఏళ్ల లోపు వారిని నమోదు చేయగా, గతేడాది ప్రత్యేకంగా 15 నుంచి 19 ఏళ్ల లోపు ఉండి ఉన్నత విద్యఆపేసిన వారిని సైతం సర్వేలో గుర్తించి ఉన్నత విద్య అభ్యసించుటకు ఆయా తరగతులలో ప్రవేశాలను కల్పించడం జరుగుతుంది. ఈ సర్వేలో విద్యార్థుల వివరాలను గుర్తించి ప్రబంధ్ పోర్టల్‌లో నమోదు చేయవలసి ఉంటుంది. ఈ సందర్భంగా విద్యాహక్కు చట్టం ప్రకారం బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి. బడీడు పిల్లలను బడికి పంపిస్తూ బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందిస్తే అక్షరాస్యత శాతం పెరుగుతుంది. బడీడు పిల్లల చేత పనులు చేయించడం చట్ట ప్రకారం నేరం, స్థానిక ప్రజా ప్రతినిధులు తోడ్పాటునందిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని ఎంఈవో రామ్ కిషన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామ్ కిషన్ రాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సుభాష్, శ్రీనివాస్, కరుణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా మహకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి మందిర్ లో మహా కవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీ సరస్వతి మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి వేడుకల సందర్భంగా భారతీయ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తెలుగు, హిందీ ఆంగ్ల భాషల్లో పాటలు పాడారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిప్పబత్తుల శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమం విశిష్టత గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

**- సింగరేణి కార్మికుల గౌరవాన్ని అసెంబ్లీ వేదికగా చాటాను: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని, కార్మికుల శ్రమను గుర్తించాలని అసెంబ్లీకి సింగరేణి దుస్తులతో వెళ్లాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్మికులకు శిరస్సు వంచి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సంఘటిత, అసంఘటిత కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి ఓసిపి 5 గనిపై సీనియర్ నాయకుడు జనగామ శ్రీనివాస్ గౌడ్, అరగంటి క్రిష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన మీ ఇంటి బిడ్డగా ఆదుకుంటూ అండగా నిలబడుతానని అన్నారు. సింగరేణిలో అవినీతికి తావు లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు కూడా ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం, ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న అరాచకాలు, సింగరేణి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేకంగా మహిళ కార్మికులకు ప్రత్యేక వసతులు కల్పిస్తానని, అవినీతికి తావులేని పరిపాలన అందించేందుకు పోరాటాలకు కూడా వెనుకాడనని, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని, అందుకు అధికారు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# సిఐటియు గెలవాలి... సింగరేణిలో మార్పు రావాలి

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ గెలవాలని, సింగరేణిలో మార్పు రావాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ ఇంక్లయిన్‌లో ఫిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన ఏర్పాటైన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికులకు గత 2011 నుంచి అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ కోల్ ఇండియాలో అధికారులకు, కార్మికులకు తిరిగి చెల్లిస్తున్నారని, మన సింగరేణిలో కూడా అధికారులకు చెల్లిస్తున్నారని, కార్మికులకు చెల్లించాలని అప్పటి నుంచి పోరాడుతున్నప్పటికీ గతంలో గెలిచిన జాతీయ సంఘాలు కావచ్చు... ప్రాంతీయ సంఘాలు కావచ్చు ఇప్పటి వరకు కూడా ఆ ఒప్పందాలను అమలు చేయించడంలో పూర్తి స్థాయిలో సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు విఫలం చెందడం జరిగిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు నికరంగా సిఐటియు కార్మికుల పక్షాన నిల్బుండి పోరాడుతుందని, ఖచ్చితంగా సింగరేణిలో సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఖచ్చితంగా కార్మికుల హక్కులను అమలు చేయిస్తామని అన్నారు. అనంతరం వివిధ యూనియన్ల నుంచి చేరిన 25 మందికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డితోపాటు నాయకులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, దాసరి సురేష్, జి.సాయికృష్ణ, సాగర్, శశి, ఆసరి మహేష్, వేణుగోపాల్ రెడ్డి, ఆరెపల్లి రాజమౌళి, వంగల శివరాంరెడ్డి తదితరులున్నారు.

# సింగరేణి కార్మిక వర్గం కోసం పుట్టిందే ఎఐటియుసి

**- యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో కార్మిక వర్గం కోసం పుట్టిందే ఎఐటియుసి అని, సింగరేణిలో, ప్రభుత్వంతో, యాజమాన్యంతో పోరాడుతూ కార్మిక వర్గ పక్షపాతిగా 80 ఏళ్ల చరిత్రలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి, నిరంతరంగా కొనసాగుతున్న సంఘం ఎఐటియుసి అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశంలు అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సిఎస్‌పి 1, జిడికె 1వ ఇంక్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ఉన్న గుర్తింపు సంఘం ట్రేడ్ యూనియన్‌గా విఫలమైందని అన్నారు. అందువల్ల సింగరేణిలో క్లరికల్, ట్రేడ్స్‌మెన్ ఖాళీలు భర్తీ కాకుండా వందలాదిగా మిగిలిపోయాయని వారు ఆరోపించారు. సింగరేణిలో విద్యావంతులైన యువ కార్మికులచే అంతర్గత ఖాళీలు నింపే విధంగా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలిస్తే కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. అవినీతిమయమైన సింగరేణిలో ప్రక్షాళన జరిగే విధంగా ఎఐటియుసి పోరాడు తుందని వారు తెలిపారు. ఈ సమావేశాల్లో నాయకులు బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, కన్నం లక్ష్మీనారాయణ, గౌతం గోవర్ధన్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, పెరుమాండ్ల



రమేష్ గౌడ్, జగదీష్, డి.సాయన్న బండి మల్లేష్, బి.సమ్మయ్య, చెరుకు శ్రీనివాస్, జంగ శ్రీనివాస్, పి.రంజిత్‌కుమార్, రామగిరి అంకుల్, కె.మురళీ, రాజమౌళి, విక్రం, వినయ్, వడాల కనకరాజు, బూడిద మల్లేష్, బండారి శ్రీనివాస్ తదితరులున్నారు. అనంతరం వన్ ఇంక్లయిన్‌కు చెందిన వంద మంది ఎఐటియుసిలో చేరగా, వారికి సీతారామయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

చందుర్తి, ప్రభాతవార్త.

సిరిసిల్ల సహకార విద్యుత్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు చందుర్తి సెస్ ఏఈ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ మంగళవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానిక కోనరావుపేట రైతు వేదికలో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కోనరావుపేట, వేములవాడ, వేములవాడ రూరల్, బోయినపల్లి, రుద్రంగి, చందుర్తి మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ ఛైర్మన్ కె.ఈశ్వరయ్యతోపాటు అధికారులు హాజరువుతున్నట్లు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 2లో 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు సోమవారం ప్రారంభం అయ్యాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దన్బాద్ వారి దిశా నిర్దేశంలో సింగరేణి సంస్థ ఈ నెల 11 నుంచి 15 వరకు నిర్వహించనున్న ఈ పోటీలకు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎంఆర్ఎస్) అండ్ చీఫ్ జడ్జ్ దన్బాద్ శ్యామిశ్రా ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా రెస్క్యూ జెండా ఎగురవేసి, దేశ వ్యాప్తంగా వివిధ కంపెనీల నుంచి వచ్చిన రెస్క్యూ టీం సభ్యుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 10 కోల్, 6 మెటల్ కంపెనీల నుంచి మొత్తం 25 జట్లు పాల్గొంటున్నాయి. పోటీలకు మొత్తం 175 మంది రెస్క్యూ సభ్యులు పాల్గొంటున్నారు. ఇందులో హిందూస్తాన్ జింక్ లిమిటెడ్ సంస్థ నుంచి మహిళా రెస్క్యూ టీమ్ సభ్యులు పాల్గొనడం విశేషం. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డి, డిఎంఎస్, డిడిఎంఎస్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఎంఎస్ నాగేశ్వర్ రావు, డిఎంఎస్ సంజయ్ కుమార్, ఎడిఎంఎస్ (ఓహెచ్) డాక్టర్ జార్జ్‌జాన్, జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, కార్పొరేట్ స్థాయి జిఎంలు, అన్ని ఏరియాల జిఎంలు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణనుఅడ్డుకుంటాం

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3, బేస్ వర్క్‌షాప్‌లో యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా వివిధ యూనియన్ల నుంచి ఆకుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో చేరిన 200 మందికి ఆయన ఐఎన్‌టియుసి కండువా కప్పి సాదారంగా యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాధించాలంటే ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో కార్మికుల పక్షాన పోరాడే ఐఎన్‌టియుసినే గెలిపించాలని అన్నారు. కార్మికుల సొంత ఇంటి కల నెరవేరాలన్న, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ మాఫీ కావాలన్న, కొత్త బొగ్గు గనులు ప్రారంభం అయి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న, లంచాలు లేకుండా కారుణ్య నియామకాలు పొందాలన్న కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే ఐఎన్‌టియుసికి ఒక అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎర్రప్రసాద్, వంగ లక్ష్మీపతి గౌడ్, అక్బర్ అలీ, అక్రం, శంకర్ నాయక్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, సంపత్ రెడ్డి, ఎట్టం క్రిష్ణ, లింగమూర్తి, మార్కండేయ, దశరథం, ప్రభాకర్, సత్యనారాయణ, రాములు, లక్ష్మణ్, ఆకుల రాజిరెడ్డి తదితరులున్నారు.

# ఆర్టీసి బస్సులలో ఫుల్... ఆటోలలో నిల్లు....

- ఉచిత ప్రయాణంతో బస్సుల్లో కిక్కిరిస్తున్న మహిళలు
- ఉపాధి కోల్పోతమంటున్న ఆటో డ్రైవర్లు
- ఆటోలను అమ్ముదామన్న కొనేవారు లేరు
- ప్రత్యామ్నయం చూపాలంటున్న ఆటో డ్రైవర్లు

చొప్పదండి ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసి బస్సులలో మహిళలందరికి ఉచిత ప్రయాణాన్ని కల్పించడంతో ఆర్టీసి బస్సులు మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసి ప్రయాణ ప్రాంగాణాలలో బస్సు స్టాపులలో మహిళల సంఖ్య అధికంగా ఉంటుంది. నిత్యం పొట్ట కూటికోసం ఆటో నడువుకునే డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా ఉందని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. ఉచిత ప్రయాణం ఉండడంతో మహిళలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసి బస్సు వచ్చేంతవరకు ఉండి బస్సులోనే ప్రయాణిస్తున్నారు. చొప్పదండి నుండి కరీంనగర్ వరకు నిత్యం 150 ఆటోలు నడుస్తున్నాయి. చొప్పదండి నుండి ధర్మారం వైపు 20 ఆటోలు, గోపాల్‌రావుపేటకు 35 ఆటోలు, జూలపల్లికి 30 ఆటోలు, కాట్నపల్లికి 30 ఆటోలు, గుమ్లాపూర్‌కు 20 ఆటోలు, వేదురుగట్టకు 30 ఆటోలు నిత్యం నడుస్తున్నాయి. చొప్పదండి నుండి కరీంనగర్‌కు వేళ్లే ఆటోలు రోజుకు కనీసం 4 ట్రిప్పులలో ప్రయాణీకులను తీసుకుని వెళ్లేవారు. వీరికి రోజువారి ఖర్చులు పోగా 800 రూపాయల నుండి 1000 రూపాయలు సంపాదించుకునేవారు గత రెండు రోజుల నుండి ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో కనీసం రెండు ట్రిప్పులు కూడా దొరకడం లేదని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. పొట్టకూటి కోసం ఆటోలను కొనుగోలు చేసి కుటుంబాన్ని వెళ్లదీసుకుంటున్నామని వారు ఆవేదన చెందుతూ ప్రత్యమ్నాయ మార్గం ప్రభుత్వం చూపాలని వారు కోరుతున్నారు. కనీసం ఉన్న ఆటోలను అమ్ముకుందామన్నా ఆటోలను కొనేందుకు ఎవరు ముందుకు రావడం లేదని ఆటో డ్రైవర్లు పేర్కొంటున్నారు. నిత్యం వచ్చే సంపాదనతో కుటుంబ పోషణ పిల్లల చదువులు, ఇతర ఖర్చులను వెళ్లదీసుకునేవాళ్లమని రోజు 300 నుండి 400 రూపాయలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడ్డదని వారుతెలిపారు. ఆటోడ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం క్రింద నెలసరి 4000 రూపాయల ఫించన్‌ను అందించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నయ మార్గం చూపి తమ కుటుంబాలను ఆదుకోవాలని పలువురు ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణంతో విప్లవాత్మక మార్పు

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త:





ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో దేశంలో విప్లవాత్మక మార్పుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ మహాలక్ష్మి పథకాలను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య సౌకర్యం కోసం ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పది లక్షలతో కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని అన్నారు. తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు పెద్ద కొడుకులా ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని సబ్బండ వర్గాల ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను తప్పకుండా అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగు రోజులు గడవకముందే రెండు గ్యారంటీలను ప్రారంభించమని తెలిపారు. మరో నాలుగు గ్యారంటీలను వాటి విధి విధానాలను రూపొందించి త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు 24 గంటల విద్యుత్ రాదంటూ విల్లర రాజకీయం చేశాయని ప్రజలు రైతులు వారి మాటలను నమ్మి ఆందోళనకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ధాన్యానికి 2500 మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అంతేకాకుండా రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళల కళ్లల్లో ఆనందం చూడాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే రాష్ట్రంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని అనారోగ్యంతో బాధపడుతూ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని అప్పుల పాలు కావద్దన్న ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పది లక్షల రూపాయలతో ఉచిత వైద్యం చేయించుకునేలా చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ కోల రమేష్, ఎంపిటిసి సభ్యులు వంచ మహేందర్, పిడి డిఆర్‌డిఏ శ్రీలత, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడిఓ భాస్కర్ రావు,అసిస్టెంట్ డిఎంహెచ్ఓ జుబెరియా బేగం, ఆర్టీసి డిపో మేనేజర్ మండల వైద్యాధికారి రమేష్, ఏఎన్ఎం అసిస్టెంట్ ఎఎన్ఎంలు వివిధ గ్రామాల నాయకులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసి అధికారులకు వినతి

రామడుగు ప్రభాతవార్త:

ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ టూ కొత్తపల్లి మోతే గోలిరామయ్యపల్లి మీదుగా గోపాల్‌రావుపేట వరకు రుద్రారం లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆర్టీసి రీజనల్ మేనేజర్ డిపో మేనేజర్‌ను కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. గతంలో ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేదని వర్షాల మూలంగా రోడ్లు దెబ్బతినడంతో మరమ్మతులు పూర్తైనందున విద్యార్థులు ఉపాధి కార్మికుల అవసరాల దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బండ అజయ్‌రెడ్డి, రుద్రారం సర్పంచ్ ఒంటెల అమరేందర్ రెడ్డి, వెంకట్రావుపల్లి సర్పంచ్ జవ్వాజి శేఖర్, నాయకులు గుర్రం రాజశేఖర్ గౌడ్, చిలుముల ప్రభాకర్ పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



# ఉచిత ప్రయాణంతో మహిళల్లో ఆనందం

- కాంగ్రెస్ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికలలో ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టగా రాష్ట్రంలోని ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఆయన అన్నారు.ఆర్థిక అసమానతలను పరిగణనలోనికి తీసుకోకుండా ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షనియమని అన్నారు. ఈ పథకంతో ఆర్టీసి బస్సులలో మహిళలు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. మరికొద్ది రోజులలో ప్రభుత్వం మిగితా గ్యారంటీలను కూడా అమలు చేస్తుందని అన్నారు. చొప్పదండి శాసన సభ్యునిగా మేడిపల్లి సత్యంను బారీ మేజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలి

- సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అలుమల్ల అనిల్‌కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అలుమల్ల అనిల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు శిరందాసు రామదాసు అన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ హయంలో సమస్యలు పరిష్కారమవుతాయని వారు అభిప్రాయాన్ని వెలుబుచ్చారు. విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని పెండింగ్‌లో ఉన్న బిల్లులని క్లియర్ చేయాలని కోరారు. గత ప్రభుత్వం పిఆర్‌సి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని పిఆర్‌సిని అమలు చేయాలని కోరారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇచ్చి ప్రమోషన్స్, బదిలీలు చెపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్ గృహ అవసరాలకు అమలు చేస్తానన్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఉచితంగా విద్యుత్‌ను అందించాలని పెండింగ్ బిల్లులను రద్దు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలకు పారిశుద్య కార్మికులను నియమించి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతవారణం కల్పించాలని కోరారు.

# జర్మనీలో నర్సింగ్ సిబ్బందిగా పని చేసేందుకు ఆసక్తి, అర్హతగల వారు రెజ్యూమ్ సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జర్మనీలో నర్సింగ్ సిబ్బందిగా పని చేయడానికి ఆసక్తి, అర్హత గల వారు తమ రెజ్యూమ్‌ను డిసెంబర్ 15లోగా టామ్‌కామ్ డాట్ జర్మనీ ఎట్‌దిరేట్‌ఆఫ్ జీమెయిల్ డాట్ కామ్ మెయిల్ ఐడికి పంపాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్ నెంబర్ 6302292450, 7901290580కు సంప్రదించాలని, మరిన్ని వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టామ్‌కామ్.తెలంగాణ.జీవి.ఇన్‌ను సందర్శించాలని తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# సొంతగూటికి చేరిన ఆప్ జిల్లా అధ్యక్షుడు

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కొండి సతీష్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కొండి సతీష్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పార్టీలో జాయిన్ అయినట్లు తెలిపారు. పార్టీలో సముచిత స్థానం



కల్పిస్తామని మంత్రి హామీ ఇవ్వారని తెలిపారు. కొండి సతీష్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, పెద్దపల్లి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్బల్ క్రీడా పోటీల్లో రాఘవాపూర్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఈ నెల 8, 9, 10 తేదీల్లో మంచిర్యాల జిల్లాలోని బీమారం మండలంలో అండర్ 14 బాల బాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈ పోటీల్లో మూడస్థానం సాధించి, క్రీడాకారులు మెడల్స్ సాధించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన జడ్పీహెచ్ఎస్ రాఘవాపూర్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మారు జాహ్నవి, ఐలి సాత్విక, అడవ మహన్వితలు పాల్గొనగా, వారికి బ్రాంజి మెడల్స్ వచ్చాయి. అదేవిధంగా పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌తోపాటు మెరిట్ సర్టిఫికేట్లను కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.హనుమంతు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన్, శ్రీనివాస్, రాజు, జయలక్ష్మి, మంజుల, మాలశ్రీ, సృజన్య తదితరులున్నారు.

## టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని కలిసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లారు. టిటిడి చైర్మన్ భుమన కరుణాకర్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆది శ్రీనివాస్‌ను టిటిడి చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## బిఆర్ఎస్ నేతల ధర్నా, రాస్తారోకో



పెద్దపల్లి, ప్రభాతవార్త.

ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపారని అనుమానిస్తూ ఎస్ఐ సత్యనారాయణ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి దౌర్జన్యంగా పలువురు పార్టీ కార్యకర్తలను కొట్టి గాయపరిచి కేసులు బనాయించారని నిరసిస్తూ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్మారం మండల కేంద్రంలోని కరీంనగర్-రాయపట్నం రహదారిపై బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని తగిన న్యాయం చేస్తామని పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్ హామీ ఇవ్వడంతో ధర్నా, రాస్తారోకోను విరమింపజేశారు.

## జనవాసాల్లో వైన్స్ షాపును తొలగించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట జనావాసాల్లో ఏర్పాటు చేసిన వైన్స్ షాపును తొలగించాలని కాలనీ ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే అనుమతి లేని దాబా, హోటళ్లను తొలగించాలని ఆ కాలనీకి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. జనావాసాల్లో మద్యం దుకాణం, దాబాతో అర్ధరాత్రి వరకు ఈ ప్రాంత వాసులకు నిద్ర లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మద్యం దుకాణం, పర్మిట్ రూంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారితోపాటు కలెక్టర్, ఎస్పీలకు సోమవారం ఫిర్యాదు చేశారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేను కలిసి మాజీ జడ్పీటిసి



ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయరమణా రావును సోమవారం ముత్తారం మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.

## నూతన తహశీల్దార్ భవనాన్ని నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలో నూతన తహశీల్దార్ భవనాన్ని నిర్మించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ముత్తారం మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీంతో ప్రజలు, అధికారులు భయాందోళనకు గురవుతున్నారని, అంతేగాకుండా సౌకర్యాలు కూడా సరిగ్గా లేవని, దీంతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల సౌకర్యార్థం నూతన తహశీల్దార్ భవనాన్ని మంజూరు చేసి, నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. కాగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు తెలిపారు.



# వేములవాడ వార్త

## వైభవంగా మహాలింగార్చన



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజు శివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణ మండపంలో సోమవారం వైభవంగా మహాలింగార్చన గావించారు. అర్చకులు 365 ప్రమిదలను లింగాకారంలో పేర్చి వెలిగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు పాల్గొని తరించారు.

## గోదావరికి మహా హారతి ఇచ్చిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన గోదావరి మహా హారతి కార్యక్రమంలో గోదావరికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతులు మహాహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి తల్లి ఆశీర్వాదాలతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, గోదావరి తల్లికి హారతులు ఇస్తూ ముక్కోటి దేవతలను కోరుకున్న మొక్కులు నిజం కావాలని కోరారు. రామగుండం అభివృద్ధి కోసం నాకు శక్తిని వ్వాలని, దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం రాజ్‌ఠాకూర్ దంపతులను సన్మానించారు. అంతకు ముందు వేద మంత్రాలతో రాజ్‌కుమార్ దంపతులకు స్వాగతం పలికారు.

## మంత్రిని కలిసిన చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్‌ను సోమవారం రాత్రి హుస్నాబాద్‌లో చందుర్తి జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా హుస్నాబాద్ నియోజక వర్గానికి వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, ఉప సర్పంచ్ గంట మల్లేశం, నాయకులు బీమరాజు కనకరాజు ఉన్నారు.

# స్థానికం బీఆర్ఎస్‌ను మరింత బలహీన పరచనుందా ?

## రిజర్వేషన్లు మారుతున్న తరుణంలో జంపింగ్‌ల రూటు ఎటు ?

## చిగురుమామిడి మండలంలో అందనంత ఎత్తులో కాంగ్రెస్ పార్టీ

చిగురుమామిడి, ప్రభాతవార్త

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో చిగురుమామిడి మండలంలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, మండలంలో మెజారిటీ రాకపోగా అసలు ఓట్లే పార్టీకి పడలేదని అంతర్మథనంలో పడ్డారు. ఓటమికి గల కారణాలు, లోపాలు, బలాలు, బలహీనతలు బేరీజు వేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సైతం ఓటమిపై పోస్టుమార్టం కూడా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో రాని మెజారిటీ ఓట్లు చిగురుమామిడి మండలంలో బీఆర్ఎస్‌కు పడతాయని విశ్వసించిన పార్టీ అధిష్టానం బంగ పడింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నుండి తేరుకోక ముందే స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల ప్రక్రియ కూడా కొనసాగబోతుందనే వార్తలు గుప్పు మనడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల గుండెల్లో గుబులు మొదలైంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుండి వలసలు వివిధ పార్టీల వైపు వెళ్ళిన విషయం తెలిసిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం పొందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మంత్రి కూడా కావడం కలిసొచ్చిన అవకాశం. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు చిగురుమామిడి మండలం నుండి మరింత పెరిగే అవకాశం ఉన్నది. అదే జరిగితే చిగురుమామిడి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలహీనం అయ్యేట్లుగా ఉన్నదని పొలిటికల్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయాన్ని పొందాలంటే కచ్చితంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందనే ఆలోచనలు కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నట్లు జోరుగా గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇదే నిజం అయితే మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరే విధంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపిటీసీ, ఎంపిపి, జడ్పీటీసీ, సింగిల్‌విండో ఎన్నికలు ఉన్న తరుణంలో జంపింగ్ జిలానీలు రక రకాల ఎత్తుగడలు వేస్తున్నారు. కేవలం వ్యక్తిగత నిర్ణయాలకే ప్రాధాన్యత ఇస్తున్న జంపింగ్‌లు పార్టీ ఉన్నతికి, మనుగడకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం గమనార్హం. ఏదైనా వ్యవస్థలో మార్పు మొదలైందంటే ఆపడం ఎవరి తరం కూడా కాదు అనేది నేడు రుజువైన సత్యం. గెలిచిన వారు పాత కొత్తలను కాపాడుకోవడం, ఓడిన వారు వీళ్ళు మన వాళ్ళు, వాళ్ళు మన వాళ్ళు కాదు అనే భావన పక్కన పెట్టి కలిసి కట్టుగా కొనసాగడమే తక్షణ కర్తవ్యం.

# అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

## ఎస్ఓఎఫ్ అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు కైవసం.. అభినందించిన విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి



కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఎస్ఓఎఫ్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో అంతర్జాతీయ ర్యాంకులతో పాటు, బంగారు పతకాలు సాధించడంతో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. ఆంగ్లం ద్వారా రోజువారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చని, పలు సమస్యలను సులభంగా ఎదురుకోవమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరగతిన తెలుసుకోవచ్చనని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎస్ఓఎఫ్ వారు నిర్వహింపబడిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందినటువంటి ఎస్.వైశ్వంత్ చక్రి 4వ తరగతి, ఎండి.మహ్మద్ జైన్, మహ్మద్ సిద్దికి 5వ తరగతి, టి.అమిత విక్రమ్ 7వ తరగతి, వి.శ్రీచరణ్ రెడ్డి 7వ తరగతి, ఎం.శ్రీహిత 8వ తరగతి, ఈ.లికిత్ కుమార్ 6వ తరగతి, పి.గోమిక 6వ తరగతి, డి.వివేక్ 9వ తరగతి తదితరులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా బంగారు పతకాలను, అత్యుత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్‌లో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో పేద ప్రజలకు 10లక్షల ఆరోగ్య బీమా పథకం

## సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు ఆరోగ్య శ్రీ పథకం అందేలా కృషి.. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో పేద ప్రజలకు 10లక్షల ఆరోగ్య బీమా పథకం కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఈ పథకం ద్వారా తెలంగాణలో అందరికీ ఆరోగ్యం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని సోమవారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అనేది పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రధాన పథకమని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ రోగులకు ఉచితంగా చికిత్స అందిస్తామని అన్నారు. అదేవిధంగా 126 రకాల చికిత్సలకు ఒక సంవత్సర కాలం ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం దరిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చికిత్స కోసం సంవత్సరానికి 10లక్షల వరకు ఆర్థిక రక్షణ అందిస్తుందని తెలిపారు. అంతేగాకుండా 1672 ప్యాకేజీలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద కవర్ చేయబడ్డాయని, సర్జికల్ సంబంధించిన 1383, మెడికల్ సంబంధించిన 289 రకాల ట్రీట్మెంట్ పేద వర్గాలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా నగదు రహిత చికిత్స, రోగికి ఉచిత ఆహారం ఛార్జీలు ఇవ్వబడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఎంపిపి సారయ్య గౌడ్, కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య, ఎరుకల కల్పన రమేష్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్లు, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన పులును సమ్మయ్య అనే వ్యక్తి సోమవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతులు సమ్మయ్య మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతుల వీరాభిమాని అయిన కొడెం శివకృష్ణ మరణించిన పులును సమ్మయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శివకృష్ణ సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొడెం శివకృష్ణతో పాటు కత్తెరశాల శ్రీధర్, మెంగని నరేష్, మిట్ట నిశాంత్, శరత్ వైట్ల తదితరులు ఉన్నారు.

# వర్ధన్నపేటను అభివృద్ధి 'మాడల్‌గా' చేస్తా

## నా గెలుపు కార్యకర్తలకే అంకితం

## అక్రమదారులకు అధికారులు సహకరిస్తే చర్యలు తప్పవు

## వారానికి రెండుసార్లు ప్రజాదర్బార్ నిర్వహణ

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తా

## యువతకు మినీ స్టేడియం నిర్మిస్తా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

## మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు

ఐనవోలు, డిసెంబర్11,ప్రభాతవార్త

వర్ధన్నపేటను మాడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో ఎమ్మెల్యేను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఎమ్మెల్యేగా గెలిచి మెట్ట మొదటిసారిగా స్వామివారి దర్శనానికి వస్తున్న సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చే సిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడారు.కార్యకర్తలు తమ భుజస్కందాలపై వేసుకుని మజిల్, మనీ పవర్ ఉన్న బలవంతుడిపైన ప్రజల ఆశీర్వాదంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలో అక్రమలు, భూకబ్జాలతో పాటు పలు సమస్యలను న్యాయ పరంగా ఎలాంటి కష్ట సాధింపులు లేకుండా పరిష్కారానికి వారానికి రెండుసార్లు ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. అక్రమలకు అడ్డుకట్ట వేసే దిశగా అధికారులతో సమీక్ష నిర్వహించి చెప్తామని అయినప్పటికీఅక్రమదారులకు సహకరిస్తే చట్టపరంగా అధికారులపై చర్యలు తీసుకుంటాం తప్ప వారిని వేధింపులకు గురి చేయమన్నారు.క్రీడల పట్ల యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ స్థలంలో మినీస్టేడియం నిర్మించుటకు ప్రయత్నం చేస్తామన్నారు.

అలాగే హన్మకొండలో ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఐనవోలులో ప్రస్తుతం ప్రైవేట్ భవనంలో ఏర్పాటుతో పాటు పోలీస్ స్టేషన్ కార్యాలయానికి సంబంధిత డిజితో మాట్లాడి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో నిధులు ఉంటే తప్పకుండా పీఎస్ నిర్మిస్తామన్నారు. ముందుగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆలయం నుండి డీజే నడుమ మహిళలకోలాటాలతో ర్యాలీగా వర్ధన్నపేటకు బయలు దేరి వెళ్లారు.కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు,మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య,నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్,బొంపెల్లి దేవేందర్‌రావు,సీనియర్ న్యాయవాది శేఖర్,కొండూరి వెంకటేశ్వర్‌రెడ్డి,మాలమహానాడు రాష్ట్ర నాయకులు మన్నె బాబు,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి,జిల్లా నాయకులు రాకేష్‌రెడ్డి,చందర్‌రెడ్డి,మహ్మద్ రఫీ,రాయపురం సాంబయ్య,మార్నేని వెంకటేశ్వర్‌రావు,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఎంపిటీసీ బొల్లపెల్లి మధుగౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు,మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి,పోలేపెల్లి బుచ్చిరెడ్డి,అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,మండల మైనార్టీ అధ్యక్షులు రహీంపాషా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య,కిసాన్ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్,ప్రైండ్ల సంపత్,ఆరూరి అశోక్,గుండవు వెంకన్న,రావుల రవికుమార్,బర్ల రవి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా.. ఇంజనీరింగ్ 09, హెల్త్అండ్ శానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 06, టౌన్ ప్లానింగ్ 28, హార్టీ కల్చర్ 01, మొత్తం 50గా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ విభాగాలకు చెందిన 25దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం, నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ, కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో అధికారులకు, సిబ్బందికి జ్యూట్‌బ్యాగులను కలెక్టర్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ హితంగా మార్చేందుకు అందరు కంకణబద్ధులై ఉందామని, చేతిసంచినే వాడుదామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, వి.రాంమ్మూర్తి, జిల్లా అధికారులు, జిల్లా హరితదళ సమన్వయకర్త గౌసియా, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టర్ సిక్తా పట్నాయక్‌నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త-సుబేదారి:**

హనుమకొండ సుబేదారిలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొదటిసారి ప్రమాణస్వీకారాన్ని ముగించుకొని హనుమకొండకు విచ్చేశారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్, కాజీపేట ఎమ్మార్వో హౌసింగ్ రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రజావాణిలో స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

ప్రజావాణి ప్రజల నుంచి స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో 47 దరఖాస్తులు రాగా ఎక్కువ పెన్షన్, భూ సమస్యలపై ఉన్నాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసి త్వరితగతిన ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరించ లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారుడికి రాత పూర్వకంగా తెలపాలని, అలాగే మళ్లీ ప్రజావాణికి రాకుండా చూడాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఎంఓ రాంరెడ్డి, డిఆర్డీఓ సంపత్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో బాధితులు పలు సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించిన సమస్యలను అధికారులు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారుల కలెక్టర్ ఆదేశించారు. ఒక సారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుడు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో 9 రెవెన్యూ, 5 మిగతా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేడారం జాతర 2024 సమీపిస్తున్నందు ప్రారంభించిన సివిల్ వర్క్స్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య, డిపిఓ వెంకటయ్య, సిపిఓ ప్రకాశ్, ఎస్‌సి కార్పోరేషన్ ఈడీ తుల రవి, ఏటిడిఓ దేశీరాం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వర్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమార స్వామి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త:**

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు కోరారు. కృష్ణాకాలనీ సింగరేణి సేవా భవన్‌లో సోమవారం వృత్తి శిక్షణ తరగతులను ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు సేవా అద్యక్షురాలు మాదవి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ప్రతి ఏటా వివిధ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించటం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ వాసవిప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, సేవా కార్యదర్శి లక్షజ్మ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# భగీరథ పనులు గోల్‌మాల్ ..

### ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్‌లు
### నీళ్లగేజ్ చూసే సోలర్లు ఎత్తుకెళ్ళిన దుండగులు
### ఏడాది కాలంగా గ్రామాలకు భగీరథ నీళ్ళు
### గ్రామపంచాయతీ నీళ్లే ప్రజల దాహం తీరుస్తున్న వైనం

**మేడారం, ప్రభాతవార్త :**

ప్రజలకు త్రాగునీళ్ల కోసం ప్రభుత్వం భగీరథ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో పనులు గోల్‌మాల్ చేసిన ఉదాంతం చోటుచేసుకుంది. మండల కేంద్రం నుండి గ్రామాల్లోకి నీటి సరఫరా గేజ్‌ను కనుక్కునేందుకు రూ.2.5లక్షలతో ఆరు సోలార్‌లను కొనుగోలు చేశారు. కాటాపురం ఏరియాకు నార్లాపురం, లింగాల, బయ్యక్కపేట, మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకు వద్ద రెండు సోలార్‌లను అమర్చారు. కరెంటు సరఫరాకు బదులుగా వీటిని పైపులైన్‌పై పెట్టారు. మూడు నెలల అనంతరం ఈ సోలార్‌లు మాయం కావడం జరిగింది. వీటిని ఎత్తుకెళ్ళింది దుండగులా ..? లేక సంబంధిత శాఖ అధికారులా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పనులు కూడా ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. మండలం పరిధిలోని నాలుగు క్లస్టర్‌లలో కూడా ఇదే విధంగా ఉన్నాయంటున్నారు.

**ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీరు ఏవి**

ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీళ్లు ఏవి అని పలు గ్రామాల ప్రజలు



ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యను అధికారులు వట్టించుకోకపోవడం ఎంతమవరకు సమంజసం అని నిలదీసిన దాఖలాలు కూడా ఉన్నాయి. మండల సభలో సైతం ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు ప్రశ్నించారు. ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేశారు. మళ్ళీ మండల సభ రానే వచ్చింది. ఇప్పటికి కూడా త్రాగునీటి సమస్యను తప్పించుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో త్రాగునీళ్ళ సమస్యను గ్రామపంచాయతీలే తీరుస్తున్నాయి.

**నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా**

నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా చేయడమే జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మండలంలోనే కాకుండా ఇంకా చాలా మండలాల్లో చేపట్టిన పనుల్లో నిధులు దుర్వినియోగం చేశారని విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని పైపులు వేసి పగిలి పోయాయని ఆయా గ్రామాల్లో ప్రజలు తెలిపారు. కాటాపురం, గంగారం, ఇందిరానగరం, తాడ్వాయి గ్రామాల్లోనే పనులు ఈ విధంగా ఉన్నాయి. ఇంకా లోతట్టు గ్రామాల్లో పనులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలుస్తుందంటున్నారు. పైప్‌లైన్‌ను అధికారులు కొనుగోలు చేసేటప్పుడు నాసిరకంగా చేసి డబ్బులు మిగిల్చికున్నారని, అందుకనే పైపులు పగిలాయని అంటున్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ విభాగాలకు చెందిన 25దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం, నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ, కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో అధికారులకు, సిబ్బందికి జ్యూట్‌బ్యాగులను కలెక్టర్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ హితంగా మార్చేందుకు అందరు కంకణబద్దులై ఉండాలని, చేతిసంచినే వాడుదామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, వి.రాంమ్మూర్తి, జిల్లా అధికారులు, జిల్లా హరితదళ సమన్వయకర్త గౌసియా, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త-సుబేదారి:**
హనుమకొండ సుబేదారిలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొదటిసారి ప్రమాణస్వీకారాన్ని ముగించుకొని హనుమకొండకు విచ్చేశారు.సోమవారం ఉదయం ఎమ్మెల్యే హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్, కాజీపేట ఎమ్మార్వో హౌసింగ్ రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రజావాణిలో స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**
ప్రజావాణి ప్రజల నుంచి స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో 47 దరఖాస్తులు రాగా ఎక్కువ పెన్షన్, భూ సమస్యలపై ఉన్నాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ మెంట్ చేసి త్వరితగతిన ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరించ లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారుడికి రాత పూర్వకంగా తెలపాలని, అలాగే మళ్ళీ ప్రజావాణికి రాకుండా చూడాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఎంఓ రాంరెడ్డి, డీఆర్డీఓ సంపత్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**
ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో బాధితులు పలు సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించిన సమస్యలను అధికారులు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారుల కలెక్టర్ ఆదేశించారు. ఒక సారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుడు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో 9 రెవెన్యూ, 5 మిగతా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేడారం జాతర 2024 సమీపిస్తున్నందు ప్రారంభించిన సివిల్ వర్క్స్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య, డిపిఓ వెంకటయ్య, సిపిఓ ప్రకాశ్, ఎస్‌సి కార్పోరేషన్ ఈడీ తుల రవి, ఏటిడిఓ దేశీరాం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వర్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమార స్వామి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త:**
సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు కోరారు. కృష్ణాకాలనీ సింగరేణి సేవా భవన్‌లో సోమవారం వృత్తి శిక్షణ తరగతులను ఏరియా అధికార ప్రతినిధి ఆజ్మీర తుకారాం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు సేవా అధ్యక్షురాలు మాధవి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించటం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ వాసవిప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, సేవా కార్యదర్శి లక్ష్మి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# భగీరథ పనులు గోల్‌మాల్ ..

**ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు**
**నీళ్లగేజ్ చూసే సోలర్లు ఎత్తుకెళ్లిన దుండగులు**
**ఏడాది కాలంగా గ్రామాలకు భగీరథ నీళ్ళు**
**గ్రామపంచాయతీ నీళ్లే ప్రజల దాహం తీరుస్తున్న వైనం**

**మేడారం, ప్రభాతవార్త :**
ప్రజలకు త్రాగునీళ్ల కోసం ప్రభుత్వం భగీరథ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో పనులు గోల్‌మాల్ చేసిన ఉదాంతం చోటుచేసుకుంది. మండల కేంద్రం నుండి గ్రామాల్లోకి నీటి సరఫరా గేజ్‌ను కనుక్కునేందుకు రూ.2.5లక్షలతో ఆరు సోలార్‌లను కొనుగోలు చేశారు. కాటాపురం ఏరియాకు నార్లాపురం, లింగాల, బయ్యక్కపేట, మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకు వద్ద రెండు సోలార్‌లను అమర్చారు. కరెంటు సరఫరాకు బదులుగా వీటిని పైపులైన్‌పై పెట్టారు. మూడు నెలల అనంతరం ఈ సోలార్‌లు మాయం కావడం జరిగింది. వీటిని ఎత్తుకెళ్ళింది దుండగులా ..? లేక సంబంధిత శాఖ అధికారులా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పనులు కూడా ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. మండలం పరిధిలోని నాలుగు క్లస్టర్‌లలో కూడా ఇదే విధంగా ఉన్నాయంటున్నారు.

**ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీరు ఏవి**

ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీళ్లు ఏవి అని పలు గ్రామాల ప్రజలు



ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యను అధికారులు వట్టించుకోకపోవడం ఎంతమవరకు సమంజసం అని నిలదీసిన దాఖలాలు కూడా ఉన్నాయి. మండల సభలో సైతం ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు ప్రశ్నించారు. ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేశారు. మళ్ళీ మండల సభ రానే వచ్చింది. ఇప్పటికి కూడా త్రాగునీటి సమస్యను తవ్వించుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో త్రాగునీళ్ళు సమస్యను గ్రామపంచాయతీలే తీరుస్తున్నాయి.

**నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా**

నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా చేయడమే జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మండలంలోనే కాకుండా ఇంకా చాలా మండలాల్లో చేపట్టిన పనుల్లో నిధులు దుర్వినియోగం చేశారని విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని పైపులు వేసి పగిలి పోయాయని ఆయా గ్రామాల్లో ప్రజలు తెలిపారు. కాటాపురం, గంగారం, ఇందిరానగరం, తాడ్వాయి గ్రామాల్లోనే పనులు ఈ విధంగా ఉన్నాయి. ఇంకా లోతట్టు గ్రామాల్లో పనులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలుస్తుందంటున్నారు. పైప్‌లైన్‌ను అధికారులు కొనుగోలు చేసేటప్పుడు నాసిరకంగా చేసి డబ్బులు మిగిల్చుకున్నారని, అందుకనే పైపులు పగిలాయని అంటున్నారు.

